ప్రజాశక్తి

మంగళవారం 13 ఫిబ్రవరి 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వెంటాడుతున్న నీటి కాలుష్యం

శారదా కాలనీలో పైపులైన్లను పరిశీలిస్తున్న కలెక్టర్, కమిషనర్

- రూ.కోట్లు కుమ్మరించినా దక్కని ప్రయోజనం
- తరచూ లీకేజీల సమస్యలు
- కలగా మిగిలిన 24 గంటల సరఫరా
- ప్రజారోగ్యంతో యంత్రాంగం చెలగాటం
- ఇంజినీరింగ్ విభాగంలో అవినీతి, అలసత్వంపైనే విమర్శలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో విలీనగ్రామాలకు కూడా కలిపి రూ.460 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టిన సమగ్ర రక్షిత నీటి పథకం పనులు పూర్తయినా ఇంత వరకు తాగునీటి కష్టాలు తీరడం లేదు. 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈనిధులు మంజూరవడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఆ తరువాత రాష్ట్ర విభజన, టిడిపి ప్రభుత్వం ఈ పనులను కొనసాగించింది. 24 గంటలనీటి సరఫరా లక్ష్యంతో ఈ ప్రాజెక్టును తీసుకువచ్చారు. ఈ ప్రాజెక్టు చేపట్టి పదేళ్లయినా ఇప్పటికి గుంటూరులో తాగునీటి కష్టాలు కొనసాగుతున్నాయి. నీటి సరఫరా పూర్తిస్థాయిలో జరగడం లేదు. 24 గంటల సంగతి ఎలాఉన్నా కనీసం రోజుకు గంటన్నర పాటు పూర్తిస్థాయిలో నీటి సరఫరా జరిగే ప్రాంతాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. ఎక్కువ ప్రాంతాల్లో రోజుకు 30 నుంచి 40 నిమిషాలు కూడా తాగునీటి సరఫరా జరగడం లేదని పలుమార్లు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రజా ప్రతినిధులు నిలదీశారు.

2018లో కూడా పైపులైన్లు లీకేజి కావడం, తాగునీటిలో డ్రైనేజినీరు కలిసి పలు ప్రాంతాల్లోనీరు కలుషితమై 24 మంది మృత్యువాతపడగా వేలాది మంది అస్వస్తతకు గురయ్యారు. ఆరేళ్లతరువాత మళ్లీ ఇటువంటి ప్రమాదం నగర వాసులను వెంటాడుతుంది. గత మూడు రోజుల్లో 75 మంది తీవ్రమైన వాంతులు, విరోచనాలతో గుంటూరు ప్రభుత్వఆస్పత్రికి వచ్చారు. వీరిలో 15 మంది డిశ్చార్జి అయ్యారు. 60మంది చికిత్స పొందుతున్నారు. పలు అర్బన్ హెల్త్‌సెంటర్లు, ఆర్‌ఎంపిల వద్ద కూడా పెద్దసంఖ్యలో రోగులు చికిత్సలు పొందుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రులకు కూడా డయేరియా కేసుల తాకిడి పెరిగింది. గుంటూరులో డయేరియా కేసులు ప్రారంభం అయిన రోజు చాలా తేలికగా మాట్లాడిన కొందరు ప్రజా ప్రతినిధులు ఇప్పుడు

▸ 2లో

గుంటూరులో నిరసన తెలియజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

అప్రెంటిస్ విధానం పునరుద్ధరణ దుర్మార్గం

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన, నోటిఫికేషన్ ప్రతుల దహనం

ప్రజాశక్తి-గుంటూరు, మంగళగిరి

సుదీర్ఘకాలం పోరాడి రద్దు చేయించుకున్న అప్రంటిస్ విధానాన్ని తిరిగి మళ్లీ ప్రవేశ పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ డిమాండ్ చేశారు. ప్రస్తుత డీఎస్సీలో అప్రంటిస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం డిఇఒ కార్యాలయం ఎదుట నిరసన తెలిసి నోటిఫికేషన్ ప్రతుల్ని దహనం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ పోస్టుకు అవసరమైన విద్యార్థులతో, ఉపాధ్యాయ శిక్షణ పొంది, టెట్, డిఎస్సీలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు, ఉద్యోగం ఇచ్చాక మళ్లీ అప్రెంటిస్ పేరుతో వెట్టిచాకిరీ చేయించటం సరికాదన్నారు. జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 15 ఏళ్లపాటు పోరాడి, సెలవులు త్యాగం చేసి, కేసులు భరించి అప్రెంటిస్ రద్దు చేయించుకుంటే ఇప్పుడు మళ్లీ పునరుద్ధరించటం దుర్మార్గమని అన్నారు.

మంగళగిరిలో నోటిఫికేషన్ కాపీలను దహనం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

కార్యక్రమంలో జిల్లా నాయకులు సిహెచ్.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్, కె.ప్రభూజీ, ఎమ్‌డి షకీలాబేగం, చంద్రశేఖర్, చిన్నయ్య, మరియన్న, వినోద్ పాల్గొన్నారు. మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో నిరసన తెలిసి నోటిఫికేషన్ కాపీలను దహనం చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు యు.రాజశేఖర్, టి.ఆంజనేయులు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ అడివి శ్రీనివాసరావు, ప్రాంతీయ శాఖ బాధ్యులు సిహెచ్ సత్యశివ నాగేశ్వరావు, సుబ్రహ్మణ్యం, టి.భాస్కరరావు, సుబ్బారావు, రాధాకృష్ణ, రాంబాబు, ఇందుమతి, వీరకుమారి, పుష్పవతి పాల్గొన్నారు.

విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

వరికపూడిశెల పనులు చేయకుంటే ఎన్నికల్లో 100 నామినేషన్లు

మాచర్ల నుండే జలసాధన సమితి పేరుతో దాఖలు చేస్తాం

ప్రజాశక్తి - వినుకొండ : వరికపూడిశెల ప్రాజెక్టుకు తక్షణమే రూ.1600 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించాలని సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక సిపిఐ కార్యాలయంలో సోమవారం విలేకర్లతో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు విలేకర్లతో మాట్లాడారు. గతేడాది నవంబర్ 15న ప్రాజెక్టుకు సిఎం శంకుస్థాపన చేశారని, ఇప్పటి వరకు ఒక్క ఒక ఇటుక బిళ్ల కూడా వేయలేదని విమర్శించారు. ప్రాజెక్టు పట్ల చిత్తశుద్ధి లేని కారణంగా నిధులు కేటాయించడం లేదని, ఇది పల్నాడు ప్రజలను నమ్మించి మోసం చేయడమేనని విమర్శించారు. రైతుసంఘం నాయకులు యు.రాము, వరికపూడిశెల జలసాధన సమితి నాయకులు రామాంజినాయక్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వరికపూడిశెల పల్నాడు ప్రజల కలని, ఎన్నికల్లో ఓట్ల కోసం అధికార పార్టీ ఆడుతున్న నాటకాలను, బూటకపు శంకుస్థాపనలను ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. ప్రభుత్వం ఇదేవిధంగా ప్రవర్తిస్తే రానున్న ఎన్నికల్లో వరికపుడిశల జలసాధన సమితి పేరుతో మాచర్ల నుండి 100 నామినేషన్లు వేస్తామని హెచ్చరించారు.

శారదా కాలనీలో పర్యటించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

శారదా కాలనీ యుపిహెచ్‌సిలో బాధితుల్ని పరామర్శిస్తున్న మేయర్, కమిషనర్ తదితరులు

స్థానిక శారదా కాలనీలో జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డి నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి సందర్శించి త్రాగునీటి కుళాయిల పరిస్తితి, పారిశుధ్య పరిస్థితుల్ని పరిశీలించారు. స్థానికులతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి సర్వేకు నియమించిన టీములు వారి ఇంటి వద్దకు వచ్చి వివరాలు సేకరించారా లేదా అనే విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శారదాకాలనీ 9వ లైన్‌లో డ్రెయినేజి, రోడ్లను పరిశీలించారు. 22వ లైన్‌లో వున్న డాక్టర్ వైయస్సార్ పట్టణ ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో షిఫ్టుల వారీగా డాక్టర్లు విధులు నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. స్వల్ప వాంతులు, విరోచనాలతో హెల్త్ సెంటర్‌లో చేరిన ఇద్దర్ని పరామర్శించారు. కాలనీ వాసులకు వాటర్ ట్యాంక్‌ల ద్వారా నీటిని అందించేందుకు, ఇంటింటి సర్వే వంద శాతం పూర్తయ్యేలా పర్యవేక్షించాలని కమిషనర్‌కు జిల్లా కలెక్టర్ సూచించారు.

ప్రతి ఇంటి నుండి నీటి నమూనాలు సేకరించాలి

వాలంటీర్ల సహకారంతో ఎమినిటీ సెక్రటరీలు డోర్ టు డోర్ నీటి నమూనాలు సేకరించాలని, ఎక్కడైనా కలుషిత నీటి సరఫరా గుర్తిస్తే వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలని నగర మేయర్

▸ 2లో

రూ. 84,850 పురుగు మందులు స్వాధీనం 2లో

పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో మార్చి 18వ తేది నుండి 30 తేదీ వరకూ పదవ తరగతి పరీక్షలు, ఒకేషనల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సమీక్షల్లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 420 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 31,291 మంది విద్యార్థులు 147 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు ఉంటాయన్నారు. ఓఎస్ఎస్సీ అండ్ ఒకేషనల్ పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు ఉంటాయన్నారు. పరీక్షల నిర్వహణకు 147 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 147 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, 1642 మంది ఇన్విజిలేటర్స్‌ని నియమించినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌ను నియమిస్తామన్నారు. ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాల తరలింపు తదితర అంశాలపై సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ షాపులను పరీక్షల సమయంలో మూసివేయించాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, 144 సెక్షన్ విధించాలని చెప్పారు. ప్రతి కేంద్రంలో సరైన ఫ్యాన్లు, విద్యుత్ సక్రమంగా వుండేటట్లు, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షలు రాయటానికి అనువైన టెబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, ఫస్ట్ ఎయిడ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అందించాలన్నారు. సమావేశంలో జెసి జి.రాజకుమారి, డిఆర్ఒ పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్ స్వాతి, ఆర్డీవో శ్రీఖర్, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్ (ఏసిజిఇ) కె.వెంకటరెడ్డి, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

వెంటాడుతున్న నీటి కాలుష్యం

(మొదటి పేజీ తరువాయి)

కంగారుపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉన్నతాధికారులందరిని గుంటూరు పంపే వరకు నగరంలోని ప్రజా ప్రతినిధులంతా ఈ అంశాన్ని చాలా తేలికగా తీసుకున్నారు. ఆ..ఏముంది...నిత్యం ఐదారుగురు జిజిహెచ్‌కి రావడం సహజం అని పలాయనవాదంతో మాట్లాడిన నాయకులంతా ఇప్పుడు కంగారుపడుతున్నారు. మూడు రోజుల్లో జిజిహెచ్‌కే 75 మంది వస్తే మిగతా ఆస్పత్రులు, ఇతర వైద్యుల వద్ద ఎంతమంది చికిత్స పొందుతున్నారనే అంచనాలు కూడా రూపొందించే పరిస్థితి లేదు.

నగరంలో రూ.450 కోట్లు ఖర్చుచేసి రక్షితనీటి పథకాన్ని నిర్మించి తరచూపైపు లైన్ల లీకేజిలు వెంటాడి నీటి సరఫరా నిలిచిపోతోంది. పలు ప్రాంతాల్లో ఇళ్లకు వచ్చే నీటి సరఫరా పైపు లైన్లు అన్ని మురుగు కాల్వల్లోనే ఉంటున్నాయి. గతంలో ఉండే పైపులైన్లను తొలగించి కొత్త ప్రాజెక్టు కింద ఫైబర్ ట్యూబులు అమర్చారు. ఇవి కూడా మురుగుకాల్వల గుండా ఇళ్లలోకి వేస్తున్నారు. వీటిపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ లేదు.ఏఈ స్థాయిలో కనీసం రోజుకు ఒక వార్డులో ఉన్న పైపులైన్లు కూడా పరిశీలించే పరిస్థితి లేదు. అంతా ఫిట్టర్లు, ప్రైవేటు కాంట్రాక్టు వర్కర్లపైనే పైపు లైన్ల నిర్వహణా అంతా జరిగిపోతోంది. ఏదైనా సమస్య వచ్చి నీటి కాలుష్యం ఏర్పడితే అప్పుడు ఉన్నతాధికారులు కదలివచ్చినా ఏఈ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్న దాఖలాలు మచ్చుకయినా కన్పించవు. ఇక డి.ఈ., ఈ.ఈస్థాయి అధికారులంతా ఇతర పనులపైనే దృష్టి సారిస్తారు. ఇంజినీరింగ్ సెక్షన్‌లో తాగునీటి వ్యవహారంపై దిగువ స్థాయి సిబ్బంది చెప్పిందే వేదం తప్ప ఎఈ, డిఈ స్థాయి అధికారుల పరిశీలన పెరగకపోవడం వల్ల నగరంలో తరచూ ప్రజలు రోగాల బారినపడుతున్నారు. సాధారణంగా తాగునీరు కాచి చల్లార్చకుండా నేరుగా తాగిన సందర్భాల్లో అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. తాగునీటి సమస్యలు పట్టించుకోకుండా అధికార యంత్రాంగం అంతా మినరల్ వాటర్ ముసుగులో ఉన్న క్యాన్ల వాటర్, వాటర్ బాటిల్స్ వినియోగానికి ప్రాధాన్యమివ్వడం వల్ల సామాన్యుల తాగునీటి కష్టాలు ఎవ్వరికీ పట్టడం లేదు. దీంతో కాలుష్యం సమస్య వచ్చినప్పుడే ఉరుకులు పరుగులుపెట్టడం పరిపాటైంది.

శారదా కాలనీలో పర్యటించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

కావటి శివనాగ మనోహర్ నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. శారదా కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుచున్న వారిని మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్ పరామర్శించి, వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఎమినిటి కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి వాలంటీర్ల సహకారంతో తాగునీటి శాంపిల్స్ సేకరించాలన్నారు. ఇంజినీరింగ్ అధికారులు తాగునీరు సరఫరా చేయు రిజర్వాయర్లను శుభ్రం చేయుటకు చర్యలు తీసుకోవాలని, శారద కాలని ప్రాంతంలో తాగునీటి పైపులైన్లకు లీకులు ఏమైనా ఏర్పడ్డాయేమో తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైసిపి గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్.నూరిఫాతిమా, డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు పాల్గొన్నారు.

శారదా కాలనీకి ప్రత్యేక కంట్రోల్ రూమ్..

శారదా కాలనీ రిజర్వాయర్‌లో డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ 9000002109, తాగునీటి సరఫరా, శ్యాంపిల్స్ పరిశీలన, లీకుల మరమ్మతులు, ప్రత్యేక పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేస్తున్నామని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు జిఎంసి పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. శారదా కాలనీలోని లైన్ల వారీగా అధికారులను కేటాయించి, పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రతిలైన్‌పై లీకులు గుర్తింపు, మరమ్మతు, డ్రెయిన్లలో ఉన్న పైప్ లైన్ల షిఫ్టింగ్, ప్రతి ఇంటిలో తాగునీటి శాంపిల్స్ సేకరణ, క్లోరినేషన్ తదితర చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్లలోనూ నీటి నమూనాలు సేకరించి, పరీక్షల నిమ్మిత్తం డైరెక్టర్ ఆఫ్ ఫుడ్ కంట్రోల్ విభాగానికి పంపాలని ఆదేశించారు.

అస్వస్థతకు కారణాలపై అన్వేషణ

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

వాంతులు, విరోచనాలు లక్షణాలతో అస్వస్థత కేసులు పెరుగుతున్న నేపథ్యంలో గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని సోమవారం పరామర్శించారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. పలువురికి వచ్చిన అనారోగ్య సమస్యలకు గల కారణాలపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. నివేదికలు త్వరగా వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్య అయి ఉండొచ్చని భావిస్తున్న నేపథ్యంలో ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా పరిశుభ్రమైన తాగునీటిని అందించాలని సూచించారు. వైద్య సిబ్బందిని పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని చెప్పారు. 24 గంటలూ అన్ని ఆస్పత్రులు పనిచేయాలని ఆదేశించారు. ఐవీ ఫ్లూయిడ్స్, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు సరిపడా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇంటింటి సర్వే పకడ్బందీగా జరిగేలా చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కష్ణబాబు మాట్లాడుతూ వాంతులు, విరోచనాల లక్షణాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ప్రాథమిక లక్షణాలు ఉన్న సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు వచ్చి వైద్య చికిత్సలు చేయించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రజల అస్వస్థతకు కారణాలను తెలుసుకునేందుకు అన్ని ప్రాంతల్లో పూర్తి స్థాయిలో మంచినీటి శాంపిళ్ళు సేకరించి ల్యాబ్ లకు పంపించాలన్నారు. అనారోగ్యానికి గురైన వారి శాంపిల్స్ సేకరించి ఫలితాలు విశ్లేషించాలన్నారు.

మంత్రి విడుదల రజిని మీడియాతో మాట్లాడుతూ ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అనారోగ్య సమస్యలు నమోదవుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించి శారదాకాలనీ, లాంచెస్టర్ రోడ్డు, ఐపీడీ కాలనీల్లో మొత్తం 23587 ఇళ్ల కు వెళ్లి ఆరోగ్య సర్వే నిర్వహించడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇప్పటికే 17312 ఇళ్లకు సంబంధించి సర్వే పూర్తయిందని తెలిపారు. అస్వస్థత కేసులు నగరంలోని పలు ప్రాంతాల నుంచి అక్కడ ఒకటి, అక్కడ ఒకటి చొప్పున వస్తున్నాయని, దీనికి కారణాలపై అన్వేషణ కొనసాగుతోందని అన్నారు. సోమ, మంగళవారాల్లో కొన్ని నివేదికలు వస్తాయని చెప్పారు.

జిజిహెచ్‌లో బాధితులను పరామర్శిస్తున్న మంత్రి రజిని

రూ. 84,850 పురుగు మందులు స్వాధీనం

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

పెదకాకాని మండలం వెనిగండ్లలో శ్రీమహాలక్ష్మి ఎంటర్ ప్రైజెస్‌లో అనుమతులు లేకుండా పురుగుమందులు విక్రయిస్తుండగా విజిలెన్సు అధికారులుదాడి చేసి రూ. 84,850 విలువైన పురుగు మందులు స్వాధీనం చేసుకున్నారు. వ్యవసాయ శాఖ నుండి అనుమతులేమీ లేకుండా కొంత మంది డీలర్ల నుండి యూనిరాన్ అను పురుగు మందును కొనుగోలు చేసి విక్రయిస్తుండగా తనిఖీ చేసి ఈ నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. 21 లీటర్ల యూనిరాన్ అను పురుగు మందును స్వాధీనం చేసుకున్నట్టు విజిలెన్సు అధికారులు తెలిపారు. పురుగు మందు నమూనాలను నాణ్యతా ప్రమాణాలను పరీక్షించుటకు పురుగుమందుల ప్రయోగశాలకు పంపారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ కె.రమణకుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామచంద్రయ్య, స్థానిక రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారి పి.సంధ్యారాణి పాల్గొన్నారు.

గుంటూరు

కాకుమాను

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు, పెదనందిపాడు

అంగన్‌వాడీలు ఇటీవల చేసిన 42వ రోజులపాటు చేసిన సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంబంధించిన జిఓలు తక్షణమే విడుదల చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి పి.దీప్తి మనోజ, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.ముత్యాలరావు కోరారు. ఈ మేరకు సోమవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమాదేవికి, సిడిపిఒ టి.కృష్ణవేణిని కలిసి వినతిపత్రాలు అందజేశారు. ముఖ్యంగా సమ్మెకాలం వేతనాలు, తదితర హామీల అమలుకు సంబంధించిన జిఓలు తక్షణమే విడుదల చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో టి.రాధ, కె.చిన్నవెంకాయమ్మ, ఎస్.కె.బాజిద్బీ ఉన్నారు. మండల కేంద్రమైన కాకుమానులో తహశీల్దార్‌కు అంగన్వాడీ యూనియన్, సిఐటియు నాయకులు వినతిపత్రం ఇచ్చారు. కె.శ్రీనివాసరావు, జి.ప్రేమలత, కె.ఝూన్సీ రాణి, టి.సువార్త, జె.లక్ష్మి కుమారి పాల్గొన్నారు.

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ న్యూస్ లెటర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ న్యూస్ లెటర్‌ను సోమవారం సంస్థ ఎక్సిక్యూటివ్ ఛైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకటశేష సాయి ఆవిష్కరించారు. గత కాలంలో రాష్ట్రంలోని జిల్లాలు, మండలాల న్యాయసేవాధికార సంస్థలు నిర్వహించిన వివిధ కార్యక్రమాలను వివరిస్తూ పొందుపరచిన ఈ న్యూస్ లెటర్‌ను ఆయన హైకోర్టు ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ వెంకటశేష సాయి మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థలు అర్హులందరికీ ఉచిత న్యాయ సహాయం అందించేందుకు, ప్రజలకు న్యాయవిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు మరింతగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి మజ్జి బబిత, హైకోర్టు లీగల్ సర్వీసుల కమిటీ కార్యదర్శి జి.మాలతి, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ పరిపాలనాధికారి డాక్టర్ హెచ్.అమర రంగేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి నుంచి విజయకీలాద్రి వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సీతానగరం విజయకీలాద్రిపై ఏడో వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 13వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 18వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా 16వ తేదీ రథసప్తమి రోజు సాయంత్రం విజయకీలాద్రి గిరి ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

ఉమ్మారెడ్డి వెంకట రమణ

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

సంక్షేమ పథకాలే వైసిపిని వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తాయని ఆ పార్టీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి ఉమ్మారెడ్డి వెంకటరమణ చెప్పారు. సోమవారం ఆయన జిల్లాకు రాగా వైసిపికి చెందిన పలువురు నాయకులు ఘనస్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి తొలుత తాడేపల్లి వచ్చి పార్టీ ముఖ్య నాయకులను కలుసుకన్నారు. తనకు లోక్‌సభ అభ్యర్థిగా ఎంపిక చేయడంతో ఆయన సిఎం జగన్‌కు దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, దేశానికి సిఎం జగన్ ఆదర్శంగా నిలిచారని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన 99 శాతం హామీలను నెరవేర్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని, వైసిపి తిరిగి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఆయనవెంట పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, పత్తిపాడు సమన్వయకర్త బలసాని కిరణ్ తదితరులున్నారు.

ఎస్‌బి డిఎస్‌పిగా పోతురాజు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా స్పెషల్ బ్రాంచి డిఎస్‌పిగా పోతురాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా ఎస్‌పి తుషార్ దూడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆయన తుళ్లూరు సబ్‌డివిజన్ నుంచి గుంటూరుకు వచ్చారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్షించారు.

పశ్చిమ డిఎస్‌పిగా మహేష్ బాధ్యతల స్వీకరణ

గుంటూరు పశ్చిమ విభాగం డిఎస్‌పిగా కె.వి.మహేష్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా నర్సరావుపేట నుంచి గుంటూరుకు బదిలీ అయ్యారు. అనంతరం ఆయన ఎస్‌పి, ఐజిలను మర్యాదపూర్వకంగా కలిశారు.

మహిళా అదృశ్యం

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని గణేష్‌పురానికి చెందిన ఆరేపల్లి కౌసల్య నాలుగు రోజులు నుండి కనిపించడం లేదని ఆమె కుమార్తె భాగ్యశ్రీ తెలిపారు. శుక్రవారం ఆటోలో తాడేపల్లిలోని సోదరుడి ఇంటికి కౌసల్య బయలుదేరారు. చింతలపూడి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఆమెను మంగళగిరిలో తాడేపల్లి వెళ్లే ఆటో ఎక్కించినట్లు తెలిపారు. ఈ ఆటోలోనే గత నాలుగు సంవత్సరముల నుండి ఇక్కడి మహిళలు కూలి పనులకు వెళుతుంటారు. దీనితో ఆటో డ్రైవర్‌పై కుటుంబ సభ్యులకు అనుమానం లేదు. అతను నమ్మకస్తుడని స్థానిక మహిళలు చెబుతున్నారు. మంగళగిరిలో ఉన్న కుమార్తె భాగ్యశ్రీ తన తల్లి సోదరుడి ఇంటికి వెళ్లి ఉంటుందని భావించారు. సోదరుడు మంగళగిరిలోని కుమార్తె ఇంట్లో ఉంటుందనుకున్నాడు. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో ఆమె కుమార్తె పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు దుగ్గిరాల వెళ్లారు. కౌసల్య భర్త గతంలోనే మరణించగా కుమారుడు కూడా పదేళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ఉన్న ఒక్క కుమార్తెకు వివాహం చేసిన కౌసల్య కూలీ

గంజాయి రహిత తెనాలే లక్ష్యం: డీఎస్పీ

- 8 మంది గంజాయి విక్రేతలు అరెస్ట్
- 3.6 కిలోల సరుకు స్వాధీనం

ప్రజాశక్తి-తెనాలి

తెనాలి సబ్ డివిజన్‌లో గంజాయి ఆనవాళ్ళను కూకటి వేళ్ళతో సహా పెకలించి వేస్తామని డిఎస్పీ బి.జనార్ధనరావు చెప్పారు. పట్టణ త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో గంజాయి విక్రేతలు 8 మందిని అరెస్ట్ చేసిన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సోమవారం ఆయన వివరాలను వెల్లడించారు. గంజాయి ముఠాపై విశ్వసనీయ సమాచారంతో త్రీటౌన్ సిఐ ఎస్ రమేష్‌బాబు సారధ్యంలో రైల్వే స్టేషన్ పాత గూడ్స్ షెడ్స్ వెనుక వైపున ఆదివారం మెరుపుదాడు చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి 3.6కేజీల గంజాయిని, రూ800 నగదును స్వాదీనం చేసుకున్నామన్నారు. నిందితులంతా తెనాలి ప్రాంతానికి చెందిన వారేనన్నారు. స్థానిక సిఎం కాలనీకి చెందిన షేక్ నాగూరా అలియాస్ గుడ్డు, మండూరి ఏడుకొండలు అలియాస్ కిట్టు, సింహాద్రి పూర్ణచంద్ అలియాస్ పూర్ణ, ఐతానగర్‌కు చెందిన రాహుత్ సల్మాన్ అలియాస్ కాట్రాజు, జ్యోతుల రాజ్‌పాల్ అలియాస్ రాజు, ఉప్పుతోళ్ళ స్వామి, మహేంద్రకాలనీకి చెందిన బల్లం భీమరాజు, ద్వారకా నగర్‌కు చెందిన మక్కిన చంద్రకిరన్ అలియాస్ ఎంకె ఉన్నారు. వీరంతా మిత్రులు. గంజాయికి బానిసలైన వీరు అదే గంజాయిని విక్రయించి, వచ్చిన సొమ్ముతో జల్సాలకు అలవాటు పడ్డారు. ఈనేపథ్యంలో నర్సీపట్టంలో ఓ వ్యక్తి వద్ద నాలుగు కేజీల గంజాయిని కొనుగోలు చేశారు. కేవలం రూ.10వేలకు కొనుగోలు చేసిన గంజాయితో దాదాపు మూడున్నర లక్షలు సంపాదించేందుకు వ్యూహం పన్ని, గంజాయిని చిన్న పొట్లాలుగా కట్టి విక్రయించేందుకు సిద్ధం చేస్తున్న తరుణంలో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. పదిగ్రాముల పొట్లాన్ని రూ.400 కు విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి ముఠాపై నిరంతరం నిఘా కొనసాగుతోందని స్పష్టం చేశారు. నిందితులను పట్టుకోవటంలో సిఐ ఎస్.రమేష్‌బాబుతో పాటు ఏఎస్ఐ షేక్ హైదర్ ఆలి, పిసిలు పి.మురళి, ఎం.అంకయ్య కృషిచేసినట్లు చెప్పారు. వారిని డిఎస్పీ అభినందించారు. సమావేశంలో సిఐ రమేష్‌డాబు, ఎస్ఐ ప్రకాశరావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్పీ, వెనుక వరుసలో నిందితులు

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 1,47,072
మిర్చి ఎగుమతి	: 1,36,885
మిర్చి నిల్వ	: 89,923

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,000 - 21,000
నెం.5	11,000 - 19,500
273	12,500 - 16,000
341	9,500 - 21,000
4884	13,500 - 16,500
సూపర్ 10	15,000- 17,000
నాన్ ఏసి	
తేజ	8,500 - 22,000
బడిగి	12,000 - 20,000
దేవనూరు డీలక్స్	10,000 - 22,000
తాలుకాయలు	5,000 - 12,000

అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి

ప్రజాశక్తి - అచ్చంపేట

అనుమానాస్పద స్థితిలో వేల్పూరు జడ్పిపిహెచ్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థి బత్తుల గణేష్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యార్థి గణేష్ కొంతకాలంగా పాఠశాలకు సరిగా వెళ్ళడం లేదు. తండ్రి కోటేశ్వరరావు మందలించడంతో చామర్రులోని కృష్ణానది వద్ద ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. శనివారం నుంచి కనిపించకుండా పోయిన తమ కొడుకు గురించి అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌లో కుటుంబీకులు ఆదివారం ఫిర్యాదు చేశారు. గణేష్ వద్దనున్న సెల్ ఫోన్ సమాచారం తెలిపారు. సోమవారం నదిలో గుర్తుతెలియని మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు విద్యారి తల్లి దండ్రులకు తెలియజేశారు. విద్యార్థి మృతి పై పలు రకాల అనుమానాలు నెలకొన్నాయి. మృతుడు గణేష్ అచ్చంపేట గ్రామానికి చెందినవాడైనా చిన్నతనం నుండి అమ్మమ్మ గ్రామం వేల్పూరులో ఉంటూ జడ్‌పి పాఠశాలలో చదువుతున్నాడు.

మహారాజశ్రీ 13వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి, విజయవాడ వారి కోర్టులో

ఐ.ఏ. నెం. 74/2023 ఓ.యస్. నెం. 148/2009

మధ్యలో
పఠాన్ అల్లావుద్దీన్ ఖాన్ మరి యిద్దరు ... పిటీషనర్లు / వాదులు
ఎదిరి
పఠాన్ మస్తాన్‌ఖాన్ మరి ఇతరులు ... రెస్పాండెంట్లు

(R.25) మాలబంటి మురళి, S/o పిచ్చయ్య, R.No.7-516/B, పెద్దబావి సెంటర్, టిప్పర్ల బజారు, మంగళగిరి.
(R.26) షేక్ షబ్బీర్ హుస్సేన్, S/o మౌలాల్, డోర్ నెం.1-1241, పార్క్‌రోడ్డు, 2వ లైన్, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.27) షేక్ అజ్గర్ అలి, S/o అన్వర్, బిజినెస్, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.28) షేక్ అన్వర్, S/o మహబూబ్, ముస్లిమ్, డోర్ నెం. 7-453/బి, శీతారామాంజనేయపేట, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.29) షేక్ ఇస్మాయిల్ S/o మౌలాలి, డోర్ నెం. 7-507/6ఎ, శీతారామాంజనేయపేట, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.30) పఠాన్ సంధాని, S/o మస్తాన్‌వలి డోర్ నెం. 7-457/ఎ, శీతారామాంజనేయపేట, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.31) మొగల్ రహీమా, S/o మస్తాన్, డోర్ నెం.1-1171, పార్క్‌రోడ్డు, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.32) షేక్ సలీం, S/o శిలార్ సాహెబ్, డోర్ నెం. 7-77, ఇస్లాంపేట, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.35) జంజనం వెంకటలక్ష్మి, W/o వెంకటేశ్వరరావు డోర్ నెం. 5-4, నియర్ గవర్నమెంట్ స్కూల్, ద్వారకా నగర్, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.36) జంజనం మల్లేశ్వరరావు, S/o వెంకటేశ్వరరావు, డోర్ నెం. 7-77, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.43) ఖాజా మొహిద్దీన్ పఠాన్, S/o Not known డోర్ నెం. 1-149, ఫస్ట్‌వార్డు, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.44) హుస్సేన్ ఖాన్, S/o Not known డోర్ నెం. 1-149, ఫస్ట్‌వార్డు, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.45) మహబూబ్ ఖాన్ పఠాన్, S/o Not known డోర్ నెం. 1-149, 1-149, ఫస్ట్‌వార్డు, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.46) వహాబీ ఖాన్ పఠాన్, S/o Not known డోర్ నెం. 1-149, 1-149, ఫస్ట్‌వార్డు, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.49) మునగాల విఠల్‌రావు, S/o భాస్కరరావు, డోర్ నెం.5-225,వీవర్స్‌కాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా.
(R.50)అందే చిన వీరాంజనేయులు, S/o పెద రామయ్య, డోర్ నెం.5-118, మంగళగిరి, గుంటూరు జిల్లా.
(R.51) షేక్ జలీల్ S/o షేక్ యాసీన్, డోర్ నెం. 3-71, పెద్దవడ్లపూడి గ్రామం, మంగళగిరి DMC
(R.52) బొంతు శ్రీనివాసరెడ్డి, S/o సుబ్బారెడ్డి, కుంచన పల్లి గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరుజిల్లా.
(R.53) గుండేసి చంద్రశేఖరరెడ్డి, S/o మస్తాన్ రెడ్డి, కుంచనపల్లి గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.
(R.58) కుర్నేలి ఆదిశేషమ్మ, W/o సూర్య ప్రభాకరరావు, షరాఫ్ బజార్, తెనాలి, గుంటూరుజిల్లా.
(R.59) బొమ్మిశెట్టి సూర్యకుమారి, W/o వరప్రసాద్, R/o షరాఫ్‌బజార్, తెనాలి, గుంటూరుజిల్లా.
(R.63) అందె వెంకటేశ్వరరావు, S/o అంకారావు, R/o కాకాని తోట, గుంటూరు, ఎ.పి.
(R.66) చింతా అంజమ్మ, W/o పరమేశ్వరరావు, R/o మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.67) చింతా పరమేశ్వరరావు, S/o సుబ్బయ్య, R/o మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.72) బిట్రా ఉమామహేశ్వరరావు, S/o సాంబశివరావు, డోర్‌నెం. 9-229, మంగళగిరి, గుంటూరుజిల్లా.
(R.73) బిట్రా సుబ్బారావు, S/o సాంబశివరావు, డోర్ నెం. 9-229, మంగళగిరి, గుంటూరుజిల్లా.

పై నెంబరు వ్యాజ్యములో మిమ్ము ప్రతివాదులుగా చేర్చుటకు గాను వేసిన పై పిటీషన్ నందు శ్రీ కోర్టువారు పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసు హాజరు నిమిత్తం ది. 14-2-2024నకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాతేది ది.14-2-2024 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై సంజాయిషీ తెలుపుకొన వలెను. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(ఆదేశానుసారంగా)

ఇట్లు
బూదరాజు శశికిరణ్,
న్యాయవాది,
కొత్తపేట, చీరాల- 523151.
బాపట్లజిల్లా, ఎ.పి.,
సెల్ : 92474 66776.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P.757/2021

Between:
Macharla Ramanamma & Another ...Petitioners
And:
Vadithiya Sivaiah & 2 others ...Respondents

NOTICE

To,
R-2: Gottipati Srikanth, S/o. Satyanarayana,
Hindu, age not known but major,
R/at D.No.2-18,
Takkellapadu Village,
Pedakakani Mandal,
Guntur District

Please take notice that the above-named petitioners herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **26-02-2024** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **26-02-2024 at 10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

B. RAMA GOPALA RAJU, CH. GEETHA, Advocates
Narsipatnam, Anakapalli District.

In The Court of The Principal Senior Civil Judge.At: Bapatla .
I.P.No:17/2023.

Between:-
Garikapati Srinivasarao, S/o Venkatappaiah(Late)
R/o Valluru(V),Kakumanu (MD), Guntur (Dt) ......Petitioner.

V/S

1)BandarupalliSambaSiva Rao, S/o Kotaiah,R/o Chinna Lingaya Palem,(V),Kakumanu(MD)Guntur (Dt).
2)Peddi HariPrasad,S/o Subbarao, R/o Chinna Lingaya Palem,(V),Kakumanu(MD)Guntur (Dt)..
3)KandruCenchu Basavaiah, S/o Known,R/o Chinna Lingaya Palem,(V),Kakumanu(MD)Guntur (Dt).
4)VishnumolakalaVenkayamma W/o Srinivas ,R/oValluru (V), Kakumanu (MD)Guntur(Dt).
5)Koniki KoteswaraRao,S/o NarasimhaRao,R/oValluru (V), Kakumanu (MD)Guntur(Dt).
6)Gorijavolu Rsmakrishna , S/o Sambaiah,R/oValluru (V), Kakumanu (MD)Guntur(Dt).
7)Nuthi VenkataRao,S/o SubbaRao , R/oValluru (V),Kakumanu (MD)Guntur(Dt).
8)Konathala VenkateswaraRao,S/o SubbaRao ,R/oValluru (V),Kakumanu (MD)Guntur(Dt).
9)Thatikonda VijayaLakshmi,W/o Ramanjaneyulu ,R/o Valluru (V),Kakumanu (MD)Guntur(Dt) .....Respondents.

ఈ నెంబరు I.P.లో పిటీషనరు అయిన G.Srinivasa Rao బాకీలు తీర్చలేక ఆర్ధిక స్తోమత దెబ్బతిని అప్పుల బాధలు భరించలేక దివాలా పిటిషన్ దాఖలు చేసుకుని ఉన్నారు .పిటీషనర్ కు ఇంకా ఎవరైనా అప్పు ఇచ్చి ఉన్న ఎడల శ్రీ కోర్టు వారి ఎదుటది:21-2-2024 ఉదయం 10:30 గంటలకు స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలెను. లేని యెడల పిటీషనరు కోరిన విధంగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేదీ :21-2-2024.

ఇట్లు
పిటీషనర్ తరపు న్యాయవాది,
నల్లమోతు సుబ్బారావు,
అడ్వకేట్, బాపట్ల.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన తెలంగాణా రాష్ట్రం, సిద్దిపేట జిల్లా, దుబ్బాక, చిట్టాపూర్ గ్రామ డోర్ నెం. 3-49రు కాపురస్తురాలు వెలివెల సుబ్బారావు గారి కుమార్తె మరియు గుజ్జేటి బాలకిషన్ గారి భార్య గుజ్జేటి కాళేశ్వరి గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియ జేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు ది.24-08-2023వ తేదీన కొల్లిపర సబ్రిజిస్ట్రారు వారి కార్యాలయములో ఒక దఖలు దస్తావేజు నెం.1480/2023గా రిజిష్టర్ చేయించుకొన్న మూలకంగా ఆస్తిని పొంది, ఆస్తిని ఆమె సంపూర్ణ స్వాదీన అనుభవ హక్కుభుక్తములో అనుభవించు చున్నంతలో ది.18-11-2023న తన తల్లిగారి ఊరైన గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం, అత్తోటకు వచ్చి అక్కడి నుండి బండి మీద రోడ్డు మార్గంలో తెనాలి వెళు తుండగా మార్గమధ్యంలో సదరు ఒరిజినల్ దఖలు దస్తావేజు పోయినది. ఎంత వెదికినా, దారిలో విచారించినా ఈ రోజు వరకు దొరకలేదు.

కావున నా క్లయింటు తరపున ఈ బహిరంగ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ఒరిజినల్ దఖలు దస్తావేజు నెంబరు 1480/2023 తేది: 24-08-2023 ఎవరికైననూ దొరికిన యెడల దిగువ అడ్రసులకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాను. అటులగాక సదరు దస్తావేజును ద్వారా ఎటువంటి లావాదేవీలు జరిపిన గాని అవి అన్నియు నా క్లయింటును బైండు చేయజాలవని యిందుమూలముగా తెలియజేయడమైనది

షెడ్యూలు :: గుంటూరు డి., కొల్లిపర సబ్.డి., కొల్లిపర మండలం, కుంచవరం గ్రామం తాలూకు దస్తావేజు దాఖలా సర్వే నెం.7-1రు య.2.98 సెంట్లు మింజుమలె య. 2.35 సెంట్లు, రెవిన్యూ సబ్ డివిజన్ దాఖలా డి.నెం.7-1Aరు య.2.60సెంట్లు మింజుమలె య.2.35 సెంట్లు భూమికి హద్దులు. పంట కాలువ హద్దులు.
తూర్పు : పంటకాలువ హద్దు
దక్షిణం : బొల్లిముంత మహేష్ గారి భూమి హద్దు
పడమర : కమతం సాంబయ్య, కారుమంచి కనకయ్య గార్ల భూమి హద్దు ఉత్తరం : కాలువ కట్ట హద్దు.
ఈ హద్దుల మధ్య య.2.35 సెంట్లు లేక హె.0.949ర్లు శేరీ మాగాని భూమి మాత్రం.

నా క్లయింటు అడ్రస్
గుజ్జేటి కాళేశ్వరి,
భర్త: గుజ్జేటి బాలకిషన్,
డోర్ నెం.3-49, చిట్టాపూర్ గ్రామం,
దుబ్బాక మండలం,
సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం
సెల్ నెం: 9866887114

ఇట్లు
గాదంశెట్టి రామకృష్ణ,
న్యాయవాది, మంగళగిరి.
సెల్ నెం: **9848504078**

పేరు మార్పు

నేను మార్పుల విజయ లక్ష్మి, W/o. మార్పుల రవి కుమార్. నివాసం డి.నెం: 2-49, రమణయ్యపేట, ఎడ్లపాడు గ్రామం, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా. నా యొక్క పూర్వపు పేరు మార్పుల విజయ లక్ష్మి, W/o మార్పుల రవి కుమార్ (వివాహం తర్వాత). నా తండ్రి గారి ప్రభుత్వ ఉద్యోగం కొరకు ఇప్పుడు నేను నా పుట్టింటి పేరుకు నా పేరు అనగా గొర్రె విజయ లక్ష్మి గా మార్చు కోవడం జరిగింది. ఇప్పటి నుండి నా పేరును గొర్రె విజయ లక్ష్మి (GORRE VIJAYA LAKSHMI), W/o. మార్పుల రవి కుమార్ (MARPULA RAVI KUMAR) గా పిలవబడును. ప్రస్తుత మరియు భవిష్యత్ సవరణలు కొరకు. (DUE TO DEATH OF MY FATHER JOB)

OR 5 Rule 20 r/w 1&5
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
OS No. 239/2021

Between :
Dantam Siva Nageswara Rao ... Plaintiff
Vrs
1. Parella Siva Parvathi (D1)
2. Parella Anantha Krishna (D2)
3. Chaganti Amruthavani (D3)
.... Defendants

To,
Defendants 2 & 3 :
Parella Anantha Krishna (D2) S/o Srinivasa Rao, D.No. 3-113, Lingaraopalem Village, Edlapadu Mandalam, Palnadu District.
Chaganti Amruthavani (D3), W/o Srinu, D.No. 3-114, Lingaraopalem Village, Edlapadu Mandalam, Palnadu District. with in the jurisdiction of chilakaluripeta P.J.C.J. Court, Palnadu District.

పై నెంబరు దావా నందు 2 & 3 అను మీరు ప్రతివాదులై వున్నారు. శ్రీ పై తెలిపిన కోర్టువారి ద్వారా దావా సమనులు శ్రీ కోర్టువారి ద్వారా, రిజిష్టరు పోస్టు ద్వారా మీకు ఎన్ని పర్యాయములు పంపినను మీరు స్వతహాగా తీసుకోనందున అనేక కారణములతో వాపసు పంపినందున, శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు తెలియజేయునది. పై నెంబరు దావా మీ హాజరు నిమిత్తం 2024వ సం॥, మార్చి నెల 06వ తేదీకి వాయిదా వున్నది. కావున మీరు (2 & 3 ప్రతివాదులు) పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, వకీలు గారి ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్న యెడల మనవి చేసుకోగలరు. అట్లు లేని యెడల ఇందు విషయమై మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన వేయించబడినది)

వాయిదాతేది : 06-03-2024

యస్.శివకుమార్,
సైదావలి షైక్,
టి.రవీంద్ర,
న్యాయవాదులు, చిలకలూరిపేట.
ఫోన్ : 98491 57154, 7989506474

TO WHOM SO EVER IT MAY CONCERN

Patchava Anasuya W/o Late P Narasimha Rao, D.No 11-26-3 Uppuluri Vari street Main Bazar Vijayawada 520001,who died on 29-10-2023 leaving behind her testate properties located in Pedavadlapudi village , Mangalagiri mandal, Guntur district, in favor of her 3 children, Viz, P Sunil Kumar, M.Saritha & G. Anitha through registered "WILL" vide 303/2020 on the file of SRO Vijayawada Dt 04-SEP-2020, that is her last "WILL", after demise of her, the "WILL" was acted upon and the said "WILL" properties, are being enjoyed by her legatees with absolute rights and possession. And now the below "WILL" schedule properties is going to be mutated in favor of the legatees.

The "WILL" schedule Agricultural properties, which are located in Pedavadlapudi village, Mangalagiri mandal, Guntur district are as below: Agricultural Land total of acre 3.20 cents

1. Agricultural Land of 1 acre in D. No 98/SY No 98, East: Chigurupati Sambashiva Rao & Sunkara Prasad, West : G Anitha land in SY No 103 & Bode kaluva, North : Musunuru Lakshmana Rao, South : Musunuru Prasad & Musunuru Srinivasa Rao
2. Agricultural Land of acre 1.04 Cents in D. No 103, East: Lingamaneni Venkateswara Rao, Well, Bode kaluva & land of Musunuru Lakshmana Rao, West : Lingamaneni Surya Prakasa Rao & Musunuru Krishnaveni, North : Lingamaneni Venkateswara Rao, Lingamaneni Subba Rao & Lingamaneni Prakasa Rao ,South : Musunuru Savitri
3. Agricultural Land of acre 0.56 Cents in D. No 102, East: Musunuru Krishnaveni, West : Railway Land, North : Lingamaneni Surya Prakasa Rao ,South : Chigurupati Saritha
4. Agricultural Land of acre 0.52 1/2 Cents in D.No 103 . East : Patchava Anasuya Land in SY No 98,West : Musunuru Krishna Veni,North :Musunuru Savithri ,South :Valluri Simhadri

If anyone have objections, claims and any other claim with regard to the above schedule property mentioned in the said registered "WILL" , they shall send their objections to Sri K Murali Kishore, Advocate, Krishna Sai Enclave,GF 2, D No 57-15-7/1, New Postal Colony, Patamata, Vijayawada within 15 days of this paper publication either personally or through registered post along with their claims documents, and after expiry of the 15 days, any other claims, they are not entertainable in the eye of law.

K.Murali Kishore
Advocate
Krishna Sai Enclave, GF 2,
D No 57-15-7/1,
New Postal Colony,
Patamata, Vijayawada 520008

ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

'కృష్ణవేణి' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - నరసరావుపేట

స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో హైదరాబాద్ కు చెందిన క్యూ - స్పైడర్ కంపెనీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్వ్యూలలో తమ కళాశాలకు చెందిన 29 విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ నాతని వెంకటేశ్వర్లు తెలిబీవలరు. 200 మంది పాల్గొన్న ఈ ఇంటర్వ్యూ లో 29 మందికి ఒక్కొక్కరికి రూ.3 లక్షలు వార్షిక వేతనంతో ఉద్యోగ అవకాశం పొందడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కళాశాల లో ఉద్యోగం పొందిన విద్యారులను అభిందించారు. కార్యక్రమం లో అకాడమిక్ డైరెక్టర్ కె. మేగేశ్వరరావు,టీపీవో ఎం.బాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి ఆఫీసర్ బిఎస్ఆర్ కె.రాజుకు అభినందన

స్థానిక ఎస్ ఎస్అండ్ఎన్ కళాశాల కు చెందిన ఎన్ సి సి ఆఫీసర్ మేజర్ బిఎస్ఆర్ కె. రాజు, ఎన్సి సి క్యాండెట్ కె. ఏడుకొండలు గత నెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా కళాశాల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు కపలవాయి. విజయకుమార్,కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు. సుబ్బరాయ గుప్తా ముఖ్యఅతిథులుగా పాలొన్నారు. ఈ సందర్భంగా కపలవాయి విజయకుమార్ మాట్లాడుతూ కళాశాల స్థాపించినప్పటి నుంచి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మొట్టమొదటి ఎన్ సి సి ఆఫీసర్ రాజు అని, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి గణతంత్ర దినోత్సవ వేడుకలకు పాల్గొన్న 128 మంది ఎన్సీసీ క్యాడెట్స్ కి న్యూ ఢిల్లీలో ఏపి, తెలంగాణ రెండు రాష్ట్రాల తరపున ఎన్ సి సి డైరెక్టేట్ కి ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సోము.మలయ్య, పి ఎన్ వి డి మహేష్, సుధీర్, మోహన్ రావు, రాంబాబు, సదాశివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండ్లతోటల సాగుకు భారీ ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి - రెంటచింతల

2024 - 25 సంవత్సరంలో మండలంలోని వివిధ గ్రామాల్లో 200 ఎకరాలలో పండ్ల తోటలు సాగు చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని ఆ మేరకు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఏపీఓ జయచంద్ర తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు క్షేత్ర సహాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జామ, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, కొబ్బరి, మామిడి తోటల సాగు చేసినట్లయితే ఎకరాకు మూడు సంవత్సరములకు ఒక లక్షా 50 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తామన్నారు ఒక్కొక్క ఎకరానికి 444 మొక్కలు అవసరమవుతాయన్నారు. ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ స్థిరమైన ఆదాయం పొందడానికి పండ్ల తోటలు సాగు మంచిదన్నారు. సమావేశంలో ప్లాంటేషన్ అసిస్టెంట్ హాజరనా, నాగరాజు సర్పంచులు ఎఫ్ఏలు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలపై భారాలు మోపుతున్న ప్రభుత్వం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం పట్టణంలోని కన్నెగంటి హనుమంతు భవనంలో కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి, ప్రజలపై భారాల మోపుతోందని,(పభుత్వ ఆస్తులను కార్పోేఒటర్లకు కట్టబెట్టే విధానాలను అవలంబిస్తోందని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ప్రకృతి వైపరీత్యాల వల్ల వ్యవసాయం దెబ్బతిందని వ్యవసాయ కూలీలకు పనులు తగ్గిపోయాయని చెప్పారు. డిమాండ్ల సాధన కోసం ఎఐఎఫ్‌టియు నాయకులు నీలాద్రి రాంబాబు మాట్లాడుతూ16న జరగనున్న సమ్మెలో కార్మికులు రైతులు ,వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎఐటియుసి నాయకులు జె.కృష్ణ నాయక్ మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం పోరాడే వారిపై నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, కేసులు బనాయించడం తగదని అన్నారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. సమావేశానికి బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సమావేశంలో భారత బచావో నాయకులు ఎస్కే సర్దార్, సిఐటియు నాయకులు వెంకటకృష్ణ, షేక్ బాబు, రామకృష్ణ, శ్యాంకోటి,సుందర్ రావు, టి.పద్మ, ఇంజనీరింగ్ కార్మికులు ప్రతాప్ కుమార్, వెలుగొండయ్య పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కార్మిక సం ఘాలు, ప్రజాసంఘాల నాయకులుల

ప్రజాశక్తి-వినుకొండ

ఈనెల 16వ తారీఖున గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని వినుకొండ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పారిశ్రామిక సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 ,000 అమలు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, కడప ఉక్కు నిర్మించాలని,కార్మికులకు పని భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సంపెంగల అబ్రహం రాజు, పచ్చి గొర్ల ఏసు, రాచపూడి ఏసుపాదం, కంచర్ల కోటేశ్వరరావు, వెలుగొండ యెహోషువ, తదితరుల కార్మికులు పాల్గొన్నారు...

ప్రజాశక్తి-కారంపూడి

అఖిలపక్ష కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపుమేరకు సోమవారం కారంపూడి లో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిపిఐ పార్టీ,సిపిఐ ఎంఎల్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మేకపోతు శ్రీనివాసరెడ్డి, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి ఉల్లిగడ్డలు నాగేశ్వరావు మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి షేక్. సైదా, రైతు కూలీ సంఘం జిల్లా నాయకురాలు జక్కంపూడి. పద్మ, కాంగ్రెస్ నాయకులు నాగేటి కొండలు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కె. వెంకటశివయ్య, సుబ్బారావు, శ్రీనివాసరెడ్డి, రామ్మూర్తి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎల్.శివశంకర్

రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అవరమైన ఫారాలను త్వరితగతిన పూర్తి చేయాలని కమాండ్ కంట్రోల్ సిబ్బందిని కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కమాండ్ కంట్రోల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజక వర్గాలలోని మండలాల వారీగా సంబందిత మండల రెవిన్యూ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదించి పెండింగ్ శాతాన్ని తగ్గించాలన్నారు. ప్రభుత్వ శాఖలలోని సిబ్బంది వివరాలను సేకరించి త్వరితగతిన డేటాను సిద్ధం చేయాలన్నారు. ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణి, జగనన్న సురక్షా వాలంటీర్ల సర్వే, నవరత్నాలలో భాగమైన పదలందరి కి ఇల్లు కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. జగనన్న సురక్షా కార్యక్రములో ఓ.పి.ల శాతం పెంచాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణి, మ్యాజిక్ సోక్ పిట్ల ఏర్పాటు వేగవంతం చేయాలన్నారు. కార్యక్రములో జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం,స్పెషల్ డిప్యూటి కలెక్టర్ అజయ్ కుమార్, డి.యల్.డి.ఓ వెంకట రెడ్డి, గ్రామ వార్డు సచివాలాయాల అధికారి గౌసియా, కమాండ్ కంట్రోల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో రేపు మినీ జాబ్‌మేళా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేదీన నరసరావుపేటలోని కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్ధ మిని జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి కె.సంజీవరావు సోమవారం తెలిపారు.మినీ జాబ్ మేళాలో పేటిఎం, ఇన్నోవ్ సోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొననున్నట్లు తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గ పరిసర ప్రాంత యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 9.30 ని.ల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని విద్యార్హతను బట్టి రూ 10 వేలు నుండి రూ 25 వేలు వరకు వేతనం ఉంటుందని తెలిపారు. 10 తరగతి నుండి ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్న 18-35 ఏళ్ళ వయసు గల నిరుద్యోగ యువతీయువకులు వ్యక్తిగత సమాచారం విద్యార్హత పత్రాలు,ఆధార్ జిరాక్స్ పాస్ పోర్ట్ ఫోటో తో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. ముందుగా www. apssdc.in అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 83285 44388, 9160200652 నంబర్లలో సంప్రదించాలని వివరించారు.

ఉచిత కంటివైద్య పరీక్షలు

ప్రజాశక్తి - దుర్గి

డాక్టర్ రామలింగారెడ్డి కంటిఆసుపత్రి ఆధ్వ ర్యంలో సోమవారం ధర్మవరం గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 98 మందికి కంటి పరీక్షలు నిర్వ హించి పలు సూచనలు చేశారు. కొంతమంది ని ఆపరేషన్ కు సిఫార్సు చేశారు. పల్నాడు ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చే సుకోవాలన్నారు.

సుందరయ్య నగర్ వాసుల ర్యాలీలో పాల్గొన్న ఏపూరి గోపాలరావు

సుందరయ్య కాలనీ వాసులకు మౌలిక వసతులు కల్పించండి: సిపిఎం

ప్రజాశక్తి-వినుకొండ

ఏళ్ళ తరబడి నివాసాలు ఏర్పాటు చేసుకొని చీకట్లో, మురుగులో నివాసం ఉంటున్న సుందరయ్య నగర్ వాసులకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, నాయకులు విఫలమయ్యారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు అన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ వాసులు పార్టీ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు సోమవారం ర్యాలీ చేసి అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి 250 కుటుంబాలు సుందరయ్య నగర్‌లో నివాసం ఉన్నాయని అన్నారు. కాలనీ వాసులు రాత్రి వేళల్లో చీకట్లో ఉండాల్సి వస్తుందని వర్షం పడితే రోడ్లు, మురుగు కాలువలు లేక మురుగులోనే మగ్గిపోతున్నారని అన్నారు. ఇళ్లల్లో కరెంటు సౌకర్యం, వీధుల్లో లైట్లు లేక చీకట్లో ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని ధర్నాలు, ర్యాలీలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులు ఓట్ల కోసం కాలనీకి రావాలంటే సమస్యలు పరిష్కరించాల్సిందేనని అన్నారు. అధికారులు స్పందించికాలనీలో మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తూ రేషన్ ఆటోను పంపాలని, పింఛన్ లు కాలనీకి వచ్చి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నా అనంతరం తహశీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె హనుమంతరెడ్డి, ఎ.ఆంజనేయులు, ఆర్. ముని వెంకటేశ్వర్లు, జి నవీన్ కుమార్, ఎస్.కె నాసర్‌బి, రామకృష్ణ, గంగాధర్ పాల్గొన్నారు.

మంగళగిరి సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

మంగళగిరి సమావేశంలో మాట్లాడుతున్న కంచుమాటి అజయ్‌కుమార్

16న గ్రామీణ బంద్‌కు సంపూర్ణ మద్దతు : సిపిఎం

అధికారులకు బంద్ నోటీసు ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు పిలుపు మేరకు ఈనెల 16వ తేదీన జరిగే గ్రామీణ బంద్‌కు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రకటించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ విస్తృత సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశానికి సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు అధ్యక్షత వహించగా రామారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే ఆందోళనలో సిపిఎం ముందుపీఠిన ఉంటుందన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య నానాటికీ పెరిగిపోతోందని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కట్టబెడుతోందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించలేని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, పంటలకు మద్దతు ధరలు కల్పించాలని కోరారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపితో కలిసి వెళుతున్న అధికార, ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో అనేక రకాల ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లేసుకుని నివాసముంటున్న వారందరికీ ఇళ్లపట్టాలు ఇవ్వాలని, తాడేపల్లి రైల్వే స్థలాల్లో నివాసముంటున్న పేదల ఇళ్లను తొలగించవద్దని డిమాండ్ చేశారు. దుగ్గిరాల కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారందరికీ నష్టపరిహారం ఇవ్వాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, ఎం.రవి, ఇ.అప్పారావు, సీనియర్ నాయకులు జెవి రాఘవులు, ఎం.పకీరయ్య, పి.బాలకృష్ణ, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి డి.వెంకట్‌రెడ్డి, దుగ్గిరాల మండల కార్యదర్శి జె.బాలరాజు, నాయకులు వి.దుర్గారావు, ఎం.భాగ్యరాజు, వి.వెంకటేశ్వరరావు, డి.శ్రీనివాస్‌కుమారి, బి.కోటేశ్వరి, దుర్గారావు, ఎం.బాలాజీ పాల్గొన్నారు.

అధికారులకు నోటీసులు

దేశవ్యాప్తంగా రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 16న జరిగే బంద్‌లో భాగంగా మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు సమ్మెలో పాల్గొంటారని సిఐటియు, ఏఐటియుసి, ఎఐఎఫ్‌టియు నాయకులు తెలిపారు. ఈ మేరకు నోటీసును కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ సోమవారం అందించారు. పట్టణంలో వివిధ ప్రభుత్వ కార్యాలయంలో సమ్మె నోటీసులను అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, సిఐటియు పట్టణ నాయకులు టి.శ్రీరాములు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి చిన్నిసత్యనారాయణ, ఎఐఎఫ్‌టియు నాయకులు కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

స్థానిక పాత మహల్ నందు రైతు సంఘం మండల సమావేశంలో ఏరువా అంజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం ప్రజానికం జీవనం సాగిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఢిల్లీలో రైతులు జరిపిన ఉద్యమాలతో తలొగ్గిన నరేంద్ర మోడీ మద్దతు ధరల చట్టాన్ని తీసుకు వస్తానని ఇచ్చిన హామీని ఇంకా నెరవేర్చలేదని, పైగా వ్యవసాయ రంగానికి కేటాయింపులు తగ్గించడం, కేటాయించిన నిధులను ఖర్చుచేయకపోవడం వంటివాటికి పాల్పడుతున్నారని విమర్శించారు. రైతులకు సబ్సిడీలు, పంట నష్టపరిహారం అందరడం లేదన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకుండా ఆయనకు భారతరత్న అవార్డు ఇవ్వడం మోసపూరితమని విమర్శించారు. దేశంలో 5.30 లక్షల ప్రైవేటు చిన్న తరహా కంపెనీలు మూత పడ్డాయని, ఇది కేంద్ర ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. కార్పొరేట్ వ్యవసాయాన్ని తేవడానికి, రైతులకు నష్టపరిచేలా తెచ్చిన భూ హక్కు చట్టాన్ని తిప్పికొట్టాలన్నారు. ఇందులో భాగంగా బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. రైతు సంఘం మండల కార్యదర్శి కె.పూర్ణచంద్రరావు, సిహెచ్.భాస్కరరావు, ఐ.రామారావు, బి.భద్రయ్య, ఎం.జోషి, ఐ.నాగేశ్వరరావు షేక్ సుభాని, కె.స్రవంతి పాల్గొన్నారు.

అరవింద మోడల్స్‌లో క్రీడాదినోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి

విద్యార్థుల్లో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపి శారీరక పెరుగుదలకు తోడ్పడేవే క్రీడలని, విద్యార్థులంతా ఆటలాడేటట్లు అరవింద స్కూలు చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్సీ కల్పలత అన్నారు. సోమవారం మంగళగిరి నిడమర్రు రోడ్‌లోని అరవింద మోడల్స్‌లో క్రీడా దినోత్సవం జరిగింది. కార్యక్రమానికి అరవింద సంస్థల డైరెక్టర్ బి.ఇంద్రాణి అధ్యక్ష వహించారు. విజేతలకు బహుమతులను ఎమ్మెల్సీ ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ చాగంటి అరవింద్, పాఠశాల అకాడమిక్ ఇన్‌ఛార్జి ఎం.వరలక్ష్మి, పిఇటిలు ఎస్.సురేష్‌కుమార్, సి.హెచ్.సుజాత పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటుకు విరాళం

ప్రజాశక్తి - దుగ్గిరాల

మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని స్థానిక బాలికల హైస్కూల్లో ఏర్పాటు చేసే నిమిత్తం గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి చుండూరు భాస్కరరావు రూ.45 వేలు వితరణగా ఇచ్చినట్లు హెచ్ఎం ఎస్.శోభాదేవి సోమవారం తెలిపారు. పాఠశాలలో అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలని దాత తీసుకున్న నిర్ణయం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

స్వర్ణకారుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తాం : విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి - మంగళగిరి

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైసిపి రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అన్నారు. పాత బస్టాండ్ సెంటర్లో రూ.5.5 కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ - ప్రగడ కోటయ్య చేనేత సముదాయాల భవనాన్ని విజయసాయిరెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్ వి.నిర్మలకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ కులగనణ సర్వే పూర్తయిన తర్వాత సామాజికంగా వెనుకబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ప్రాధాన్యత చట్ట సభల్లో పెరుగుతుందని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం ఈ భవనాన్ని నిర్మించినట్లు చెప్పారు. త్వరలో స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని కూడా ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సామాజిక న్యాయం జరగాలంటే రాష్ట్రంలో మళ్లీ వైసిపిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, జూపూడి ప్రభాకర్, లేళ్ల అప్పిరెడ్డి, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గంజి చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే కాంద్రు కమల, ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహన్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

ఎంటర్‌ప్రెన్యూర్‌లుగా ఎదగండి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులందరూ ఎంటర్‌ప్రెన్యూర్‌లుగా ఎదగాలని గుంటూరులోని రీజనల్ ఆఫీస్ స్పైసెస్ బోర్డ్ డెప్యూటీ డైరెక్టర్ అనన్ దెబ్బర్మ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 'మేరా యువ భారత్ సుగంధ ఉద్యోగ్ మంథాన్'లో భాగంగా స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ, భారత ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీల సంయుక్త ఆధ్వర్యంలో 'బూట్ క్యాంప్ ఆన్ కల్టివేషన్, క్వాలిటీ మేనేజ్‌మెంట్ అండ్ ఎక్స్‌పోర్ట్-ఎంపవరింగ్ యూత్ స్పైస్‌ప్రెన్యూర్' అంశంపై విద్యార్థులకు శిక్షణిచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరులోని రీజనల్ ఆఫీస్ స్పైసెస్ బోర్డ్ డెప్యూటీ డైరెక్టర్ అనన్ దెబ్బర్మ మాట్లాడుతూ జిల్లాలో సాగవుతున్న మిర్చి, పసుపు పంటలను వివిధ దేశాలకు ఎగుమతి చేసి, ఎంటర్‌ప్రెన్యూర్‌లుగా ఎలా ఎదగవచ్చో విద్యార్థులకు వివరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీల గురించి వివరించారు. బిజినెస్ ప్రారంభించాలనుకునే విద్యార్థులు అందుకు సంబంధించిన అనుమతులు ఎలా తీసుకోవాలో చెప్పారు. నాబార్డ్ జిల్లా డెవలప్‌మెంట్ మేనేజర్ జి.శరత్‌బాబు మాట్లాడుతూ ఎంటర్‌ప్రెన్యూర్‌లుగా ఎదగాలనుకునే విద్యార్థులకు నాబార్డ్ ద్వారా చేయగలిగే ఆర్థిక సహాయాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గుంటూరులోని లాం సైంటిస్ట్ డాక్టర్ అనిల్‌కుమార్, గుంటూరులోని మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ జంగం కిరణ్‌ప్రభు, గుంటూరులోని ఐటీసీ ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్ శ్రీచైతన్య పాల్గొన్నారు.

9న జాతీయ లోక్‌అదాలత్

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవియస్‌బిజి. పార్థసారధి అన్నారు. రాజీపడదగ్గ క్రిమినల్ కేసులకు, భాగాపంపిణి కేసులకు, ఇతర సివిల్ కేసులను రాజీ చేసుకోవడానికి కక్షిదారులకు జాతీయలోక్ అదాలత్ గొప్ప అవకాశమని పేర్కొన్నారు. సోమవారం జిల్లాకోర్టు ఆవరణలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో పార్థసారధి మాట్లాడుతూ జాతీయ లోక్‌అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం ద్వారా కక్షిదారులు తమ విలువైన సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకోవచ్చని, కావున వచ్చేనెల 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి మాట్లాడుతూ న్యాయవాదులు ప్రభుత్వ అధికారులు కక్షిదారులు అందరూ జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి సహకరించాలని కోరారు. కక్షిదారులకు విద్యాహక్కు చట్టం గురించి తెలిపారు. సమావేశంలో పలువురు న్యాయవాదులు, సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ రిపేరుపై శిక్షణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

కుట్టు మిషన్ రిపేరు, సర్వీసింగ్‌పై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగంలోని నైపుణ్య శిక్షణ కేంద్రంలో సోమవారం శిక్షణ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ బి.కరుణ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సిఎస్ఆర్) ద్వారా ఈ ఉచిత శిక్షణ ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. గ్రామీణ మహిళలు ఈ శిక్షణలో నైపుణ్యం పొందడం ద్వారా మిషన్ నిర్వహణలో వారి డబ్బును, సమయాన్ని ఆదా చేసుకోవచ్చని చెప్పారు. భవిష్యత్తులో ఎలక్ట్రానిక్ కుట్టుమిషన్లపై కూడా శిక్షణ ఇవ్వాలని సూచించారు. సిఎస్ఆర్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ సరస్వతి రాజు మాట్లాడుతూ జూట్‌బ్యాగ్‌లు తయారీ, వివిధ రకాల ఉత్పత్తులపై నెలరోజుల శిక్షణను వచ్చేవారం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పాల్గొనడానికి ఆసక్తి ఉన్న మహిళలు 9848286477 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ, కె.రూప, శిక్షకులు షేక్ కరిముల్లా, సిబ్బంది సాయిలీల, ఎన్.శ్యాము పాల్గొన్నారు.

ధనలక్ష్మి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్‌తో వర్సిటీ ఒప్పందం

ప్రజాశక్తి -ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ వ్యాపార అధ్యయన విభాగం, చిలకలూరిపేటలోని ధనలక్ష్మి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ సోమవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. వర్సిటీ వీసీ పి.రాజశేఖర్ సమక్షంలో ఎంఒయు పత్రాలను ధనలక్ష్మి గ్రూప్ డైరెక్టర్ ఎస్.హనుమంతరావు, వర్సిటీ రిజిస్ట్రార్ బి.కరుణ మార్చుకున్నారు. విద్యా విషయక అంశాల్లో ఎంబీఏ కోర్సు రూపకల్పన, విద్యార్థులకు ప్రాజెక్టుల నిర్వహణ, ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశాలపై పరస్పరం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ప్రొఫెసర్ వి.చంద్రశేఖరరావు, అధ్యాపకులు డాక్టర్ డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ జాకీర్ హుస్సేన్, డాక్టర్ విజయవాణి, డాక్టర్ ఉమ, డాక్టర్ శ్యామల పాల్గొన్నారు.

ప్రాజెక్టు ఈఈగా బాధ్యతలు చేపట్టిన సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటచింతల మండలంలోని సత్రశాల వద్ద కృష్ణా నదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టైల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఈ ఈ(సివిల్)గా బిఎస్ సుబ్రహ్మణ్యం సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయన విజయవాడ విద్యుత్ సౌదా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు ఇప్పటిదాకా ఇక్కడ శ్రీశైలం కుడిగట్టు విద్యుత్ ప్రాజెక్ట్ కు చెందిన రమేష్ కుమార్ ఇన్చార్జిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యాన్ని ప్రాజెక్ట్ ఎస్ ఈ వెంకటరమణ,సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఈఈ నాగరాజు, ఏడిఈ మహమ్మద్, గిరిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లో తహశీల్దార్ పరిశీలన

ప్రజాశక్తి-పెదకూరపాడు

స్థానిక ఆర్.సి.యం పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సోమవారం తహశీల్దార్ జీవిగుంట ప్రభాకర్‌రావు తనిఖీ చేశారు. వసతులు ఎలా ఉన్నాయి ,లైటింగ్, కాంపౌండ్ వాల్ ను పరిశీలించినట్లు చెప్పారు. ఆయనతోపాటు పెదకూరపాడు విఆర్ఓ నరసింహారావు పాల్గొన్నారు.

ఈబీసీ నేస్తం దరఖాస్తులను త్వరగా పరిశీలించాలి

ప్రజాశక్తి- పెదకూరపాడు

ఈ బీసీ నేస్తం దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని సచివాలయ సిబ్బందిని పెదకూరపాడు ఎం డి ఓ ఈ మల్లేశ్వరి కోరారు. సోమవారం పెదకూరపాడు 2, 3 సచివాలయాలను ఆమె పరిశీలించారు. వాటిలో ఏమైనా లోపాలుంటే వెంటనే గుర్తించాలన్నారు. ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ లను సకాలంలో పూర్తి చేయాలన్నారు.

ప్రజల ఆస్తులకు రక్షణ లేని చట్టాన్ని రద్దు చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ప్రజల ఆస్తులకు రక్షణ లేని భూమి యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారూరి లింగారెడ్డి డిమాండ్ చేశారు. భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సత్తెనపల్లి తాలూక న్యాయస్థానం ప్రాంగణంలో ఉన్న న్యాయదేవత విగ్రహం ముందు సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగు తున్న రిలే దీక్షలు శిబిరాన్ని మారూరి లింగారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడారు. ఈ శిబిరంలో న్యాయవాదులు కె.హరిబాబు,రాజశేఖరుని గోపాలకృష్ణమూర్తి, వి.పాపారావు, బి.రామిరెడ్డి, బి.కోటేశ్వం ౕరావు, యు.నయన, కె.సాయి సీనియర్ న్యాయవాద గుమస్తా కె.జీవ అచ్యుత రాజు కూర్చున్నారు.

జూనియర్ సివిల్ జడ్జి మృతికి సంతాపం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

గురజాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి. షర్మిల ఆకస్మికంగా మృతి చెందడంపై మాచర్ల అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. శారద, న్యాయవాదులు ద్రిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. సంతాపసభ నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జె.శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సీని యర్ న్యాయవాదులు సిహెచ్. నాగిరెడ్డి, జి.సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తీసుకున్న డబ్బులు తిరిగివ్వట్లేదు

'జగనన్నకు చెబుదాం'కు ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు త్వరితగతిన విచారణ జరిపి న్యాయం చేయాలని ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన జగన్నన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ,ఆర్థిక,ఆస్తి తగాదాలు,ఉద్యోగ మోసాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు అందాయన్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రజలకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి(అడ్మిన్) ఆర్. రాఘవేంద్ర, ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్ర రాజు, డీఎస్పీలు పల్లపు రాజు, వి ఎస్ ఎన్ వర్మ, జి సి గురునాథ్ బాబు,ఎస్.కె షర్ఫుద్దీన్, సీఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

చిలక లూరిపేట పట్టణానికి చెందిన ఒక మహిళ తనకు తెలిసిన మరొక మహిళకి ఏడాది క్రితం రూ.12 లక్షలు ఇవ్వగా 6 నెలల్లో ఇస్తానని చెప్పి రూ 4.50 లక్షలు ఇచ్చి మిగతా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోందని ఫిర్యాదు

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి

చేశారు. తీసుకున్న డబ్బులు ఇవ్వక పోగా బెదిరింపులకు పాల్పడుతోందని, తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.

సత్తెనపల్లి పట్టణానికి చెందిన ఎక్కల వెంకట రామారావు ఏడేళ్ల క్రితం తెలిసిన వ్యక్తికి వ్యక్తిగత అవసరాల నిమిత్తం రూ.10 లక్షలు ఇచ్చినట్లు ఆ తర్వాత సదరు వ్యక్తి డబ్బులు ఇవ్వ కుండా కొట్టడానికి వస్తున్నాడని బెదిరిస్తున్నాడని న్యాయం చేయాలని కోరారు.

తన ఇంటికి వెళ్లే మార్గంలో రోడ్డుపై బండలు పాతడంతో వెళ్లేందుకు వీలు లేకుండా ఇబ్బందులు పెడుతున్నారని దుర్గి మండలం కోలగుట్ల గ్రామానికి చెందిన మమ్ము శ్రీనివాస రావు ఫిర్యాదు చేశారు.దీనిపై దుర్గి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని , న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సాయి బాలాజీ వెంచర్‌లో అక్రమాలు వాస్తవం

ఎమ్మెల్యేపై మండిపడ్డ అరవిందబాబు

ప్రజాశక్తి - నరసరావుపేట

సాయి బాలాజీ వెంచర్ లో ప్రభుత్వ భూమి లేదని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చెప్పడంపై నరస రావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ డాక్టర్ చదలవాడ అరవిందబాబు విమర్శలు చేశారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయి బాలాజీ వెంచర్ లో 45 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ప్రతి పక్షాలు,ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతుంటే ఎమ్మెల్యే ఏమీ లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.మొదట సాయి బాలాజీ వెంచర్ కి తనకు సంబంధం లేదని చెప్పిన ఆయన, ఆదివారం ప్రెస్ మీట్ లో మాత్రం వెంచర్ తనదేనని ఒప్పుకున్నారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ వెంచర్లో ప్రభుత్వ భూమి 175 నుంచి 207 మధ్యలో ప్రభుత్వ భూమి,ఇనాం భూముల ఉందని చెప్తే ప్రభుత్వ భూమే లేదని అది ప్రైవేటు వ్యక్తులదని చెప్తున్నారని,ఆ ప్రైవేట్ వ్యక్తులకు భూమి ఎలా వచ్చిందో చెప్పాలని నిలదీశారు. వెంచర్లో మొత్తం 45 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని 183 సర్వే నెంబర్ లో 16.47 ఎకరాల ఇనాం భూమి,207లో ఒక ఎకరం ప్రభుత్వ పోరంబోకు భూమి,నోషన్ ఖాతా ఇలా అన్ని కలిపి 45 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ చేసింది ఆరోపణలు కాదని ఆధారాలతో సహా వాస్తవాలను మీడియా ముఖంగా ప్రజలకు తెలియజేశామని చెప్పారు. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి దమ్ము,ధైర్యం ఉంటే అవినీతి చేయకపోతే సాయి బాలాజీ వెంచర్ పై కలెక్టర్ తో ఎంక్వయిరీ చేయించాలని డిమాండ్ చేశారు. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంచర్లో చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయం భూమి మూడున్నర ఎకరాలు ఉన్నాయని ఒప్పుకున్నారని ఆ భూమి అడంగల్ ఎలా నమోదు చేశావో చెప్పాలని ప్రశ్నించారు. ఇనాం భూములకు పట్టాల ఇచ్చారని గోపిరెడ్డి తప్పుడు ఆధారాలు చూపుతున్నారని ఇనాం భూములు ప్రైవేటు వెంచర్లకు ఎలా కలుపుకున్నారో,అ భూముల ఎలా అమ్ముకున్నారో ఆ అధికారం ఎవరిచ్చారో నిలదీశారు. అరవింద బాబు వెంచర్ ప్లాను

మాట్లాడుతున్న చదలవాడ అరవింద్ బాబు

చూపిస్తూ ప్రభుత్వ భూమి వివరాలను మీడియా ముఖంగా ప్రజలకు బహిర్గతం చేశారు.

వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు

ప్రజాశక్తి- వినుకొండ

రాష్ట్రంలో సాగుతున్న ప్రజావ్యతిరేక వైసిపి ప్రభుత్వం వ్యతిరేకిస్తూ పట్టణంలోని 29వ వార్డు హనుమాన్ నగర్ నుండి పాలడుగు శ్రీను ఆధ్వర్యంలో 80 కుటుంబాలు వైసీపీ నుండి టిడిపిలో చేరారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



సమక్షంలో వారు పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఆంజనేయులు మాట్లాడుతూ వైసిపి పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. నిత్యం పేదల జీవనం కష్టతరంగా మారిందని ఉపాధి కల్పనకు ఈ ప్రభుత్వం రాయితీ రుణాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఒక్క అవకాశం అని జగన్ రెడ్డి పేద ప్రజలను మోసం చేశాడని విమర్శించారు.

'ఆసరా' చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-రాజుపాలెం

నాల్గవ విడత ఆసరా చెక్కులను సోమవారం రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నాల్గో విడత డ్వాక్రా రుణమాఫీ క్రింద ఐదు కోట్ల అరవై తొమ్మిది లక్షల రూపాయలను వాని ఖాతాల్లో జమ చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి టి.రాజేశ్వరి, మండల కన్వీనర్ వి.శ్రీనివాసరావు, మండల అభివృద్ధి చైర్మన్ ఎం.సుబ్బారెడ్డి, ఎంపిడిఒ టి.శ్రీనివాసరావు, ఎపిఎం సునీత పాల్గొన్నారు.

రేపటి బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయనున్న మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఈ నెల 14న నరసరావుపేట వస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేయనున్న ర్యాలీ, భారీ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా వైసిపి శ్రేణులు ఎస్.సి,ఎస్టీ, బిసి, మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మంత్రి అంబటి రాంబాబు, వైసిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ అతిథి గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థిగా బిసి అభ్యర్థిని ప్రకటించడాన్ని జిల్లా ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అనిల్ కుమార్ యాదవ్ పోటీ చేసి ఉన్నత స్థానానికి చేరాలని ఆకాంక్షించారు. టిడిపి, జనసేన పార్టీలు రాష్ట్రంలో అనైతిక రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. వైసిపి అభ్యర్థుల విషయంలో ఎటువంటి గందరగోళాలు లేవన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థులుగా జగన్మోహన్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు లే పోటీలో ఉంటారని, పవన్ కళ్యాణ్, నారా లోకేష్, షర్మిల, బిజెపిలు లెక్కలో లేని నాయకులని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర రాజధాని అమరావతి ఏదని అడిగిన ప్రశ్నకు 'అమరావతి' అని సమాధానిమిచ్చారు. మూడు రాజధానులు వైసిపి విధానమని, ఇందులో ఎటువంటి మార్పు లేదని స్పష్టం చేశారు. సమావేశంలో చిలకలూరిపేట నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జి మల్లెల రాజేష్ నాయుడు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం నాగులవరంలో రూ. 25 లక్షలతో చేపట్టిన బాప్టిస్ట్ చర్చి నిర్మాణానికి ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు బెల్లంకొండవారి పాలెంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ నెల 15 న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకష్ణారెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వైసిపి నాయకులు కేక్ ను కట్ చేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి,మాచర్ల ఎంపీపీ బి. మంగమ్మ, వైస్ ఎంపిపి పి.సుజాత కోటిరెడ్డి పాల్గొన్నారు.మాచర్ల రూరల్ పరిధి గ్రామమైన కంభంపాడు గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, వినాయకుని దేవాలయం నిర్మించేందుకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజు లకు ఇచ్చిన మాట ప్రకారం స్థలాన్ని కేటాయించి,ఆ స్థలంలో కమ్యూ నిటీ హాల్,వినాయకుని దేవా లయం నిర్మించుకునేందుకురూ.40 లక్షల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు.

ఆర్‌బికె, హెల్త్ సెంటర్ భవనాల ప్రారంభం

ప్రజాశక్తి-వినుకొండ

మండలంలోని పిట్టం బం డలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైయ స్సార్ హెల్త్ సెంటర్ ల నూతన భవనాలను సోమవారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభించారు.

ఆర్‌బికె తాళాలు పగలగొట్టిన గుర్తుతెలియని దుండగులు

ప్రజాశక్తి-నకరికల్లు: గుర్తుతెలియని వ్యక్తులు రైతు భరోసా కేంద్రం తలు పుల తాళాలు పగలగొట్టిన సంఘటన దేచవరం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. రైతు భరోసా కేంద్రం సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం లైట్లు ఆర్పడానికి వచ్చిన వ్యక్తి చూసి తాళాలు పగలగొట్టిన సంగతి గ్రామస్తులకు తెలిపాడు. ఎంపిఈవో కె.రవిబాబు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పైడి రాంబాబు తెలిపారు. ఈ సంఘటన తెలియడంతో వైసిపిమండల కన్వీనర్ బి. రాఘవరెడ్డి తన సొంత నిధులతో సచివాలయం, ఆర్‌బికె, వెల్‌నెస్ సెంటర్లకు 10 సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
మంగళవారం 13 ఫిబ్రవరి 2024

ఆందోళనొద్దు.. కాచి చల్లార్చి తాగండి

నగర కమిషనర్ కీర్తి చేకూరి - పలు ప్రాంతాల్లో పరిశీలన, బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-గుంటూరు

నగర ప్రజలు తాగునీరు సమయంలో వచ్చే నీటిని కాచి, చల్లార్చి వినియోగించుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి చెప్పారు. కమిషనర్ సోమవారం ఉదయం 6 గంటలకు క్షేత్ర స్థాయి పర్యటనలో పొన్నూరు రోడ్డులోని భారహిమం పంజా, పకీర్‌గూడెం ప్రాంతాల్లో కార్పొరేటర్లు, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పర్యటించి, తాగునీటిలో క్లోరిన్ శాతాన్ని పరిశీలించారు. అదే ప్రాంతంలో అనారోగ్యానికి గురై జిజిహెచ్‌లో చేరిన, జిజిహెచ్ నుండి డిశ్చార్జ్ అయిన బాధిత కుటుంబాలను సందర్శించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. సందర్శించిన 18 గృహాల్లో ఎంతమంది నివశిస్తున్నదీ, ఎంతమంది అనారోగ్యంకి గురైనది, అందులోని కారణాలు ఆరా తీశారు. సదరు ప్రాంతంలో జరిగే సర్వేలో పూర్తి సమాచారం అందుబాటులో లేక, సర్వేలో నిర్లక్ష్యం వైఖరి కారణంగా సంబంధిత వార్డు ఎమినిటి సెక్రెటరీ కిరణ్మయికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఎస్ఇని ఆదేశించారు. సర్వే పారదర్శకంగా లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే ప్రాంతంలో జిజిహెచ్ నుండి డిశ్చార్జ్ అయిన పకీర్‌గూడెం నివాసి 60 ఏళ్ల సయ్యద్ ముంతాజ్ గృహానికి వెళ్లి తాగునీటి క్లోరిన్ పరీక్షలు చేయించారు. తాగునీటిని కాచి చల్లార్చి తాగాలని సూచించారు. కేసులు నమోదైన ప్రాంతాలే కాకుండా రిజర్వాయర్ నుండి తాగునీటి సరఫరా జరిగే అన్ని గృహాల్లోనూ ఎమినిటీ సెక్రెటరీలు, ఎఎన్ఎంలతో డోర్ టు డోర్ సేర్వే నిర్వహిస్తున్నామన్నారు. తాగునీటి సరఫరాపై ప్రజలు ఆందోళనకు గురికావద్దని, వాటర్ ట్యాంకర్ల ద్వారా వినియోగించే నీటిని కుడా కాచి

జిజిహెచ్ నుండి డిశ్చార్జి అయిన మహిళతో మాట్లాడుతున్న కమిషనర్, ఇతర అధికారులు

చల్లార్చిన తరువాతే వినియోగించుకోవాలని సూచించారు. తాగునీటి సమస్యల సత్వర పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను (0863-2345103)ను వినియోగించుకోవాలని సూచించారు. పర్యటనలో కార్పొరేటర్లు సంకూరి శ్రీనివాస్, షేక్ ఖాజా మొహిద్దిన్ చిస్టి, ఎస్ఇ సుందర్రామిరెడ్డి (ఇన్‌ఛార్జి) పాల్గొన్నారు.

సోషల్ మీడియా కథనాలకు ఖండన

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పోలీసుల పేరుతో సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను సిఐ మధుసూదనరావు ఖండించారు. ప్రతిష్ట గల ఓ విశ్వవిద్యాలయంలో అసాంఘిక కార్యకలాపాలు జరిగినట్లు వార్తా కథనాలు రావడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇటువంటి కథనాలను ఎవరూ నమ్మొద్దన్నారు. రెండ్రోజుల క్రితం ఓ విద్యార్థి హాస్టల్ పైఅంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకోగా దీనిపై తాము కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు చెప్పారు. కేసు విచారణలో ఉండగానే సోషల్ మీడియాలో వస్తున్న అబద్ధపు ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అసత్య ప్రచారంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

కమ్యూనిటీ కాంట్రాక్ట్ సిస్టంపై శిక్షణ

ప్రజాశక్తి - చేబ్రోలు

కమ్యూనిటీ కాంట్రాక్ట్ సిస్టంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అభివృద్ధి పనుల నిర్వహణలో భాగంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణిచ్చారు. ఇన్‌ఛార్జి ఎంపిడిఒ జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా శాఖలో నిర్వహించే అభివద్ధి పనులు కాంట్రాక్టర్ల ద్వారా చేయగా మిగిలిన వున్న పనులను పారదర్శకంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంట్రాక్ట్ సిస్టం కింద చేయాల్సి ఉంటుందన్నారు. మండల, గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి, ఆ కమిటీల ద్వారా చేయు పనులు చేయించాల్సి ఉంటుందని, దీనికి సంబంధించి సాంకేతిక సమస్యలు, నాణ్యతా ప్రమాణాలు, ఇతర అంశాఇలపై అవగాహన కోసం శిక్షణిస్తున్నామని చెప్పారు. మండల కమిటీలో ఆర్‌డబ్ల్యూఎస్ చైర్మన్‌గా డివైఇఇ, మెంబర్ సెక్రటరీగా ఎఇఆర్‌డబ్ల్యూఎస్, సభ్యులుగా ఎంపిడిఒ, సెర్ప్ ఎపిఎం, రెవెన్యూ శాఖ అధికారి, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. గ్రామస్థాయిలోనూ కమిటీ ఉంటుందన్నారు. శిక్షణలో ఎంపిఎం వి.నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎఇ జి.వరదరాజులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.పది లక్షల విరాళం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ లక్ష్మీనసింహ స్వామి దేవస్థానంలో నిత్యాన్నదాన పథకం నిర్వహణ నిమిత్తం భారీ విరాళం లభించింది. విజయవాడకు చెందిన కేతినేని గోపాలకృష్ణ, నాగనీలిమలు రూ.10 లక్షలను అందించారు. ఈ మేరకు చెక్కును సోమవారం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఈవో ఎ. రామకోటిరెడ్డికి ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం కృషి : జమీవుల్లా

జమీవుల్లాను తాడేపల్లిలో సత్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి, తాడేపల్లి

జిల్లాలోని మైనార్టీలను ఏకతాటిపైకి తెచ్చి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ జమీవుల్లా అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన సోమవారం మంగళగిరిలోని కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ లౌకిక పార్టీ అని, పార్టీ పూర్వవైభవం కోసం అందర్నీ కలిసి కృషి చేస్తానని చెప్పారు. షర్మిలను సిఎంగా, రాహుల్ గాంధీని పిఎంగా చేయడానికి అందరూ కలిసి రావాలన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు సత్కరించారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఎం.జగన్మోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కె.జీవన్‌సాగర్, నాయకులు కె.పున్నారావు, సయ్యద్ సుభాని, బి.కిషోర్, బి.శివసామిరెడ్డి, ఐ.శివాజీ పాల్గొన్నారు.

ఉండవల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని జమీఉల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన, దళితులు, మైనార్టీలపై దాడులు చేస్తున్న బిజెపి, వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రానికి అడుగడుగునా అన్యాయం చేసిన బిజెపిని త్వరగా వదిలించుకుంటేనే మంచిదన్నారు. కార్యక్రమంలో నాయకులు పఠాన్ మహ్మద్‌ఖాన్, హరిబాబు, బి.శివసాంబిరెడ్డి, కె.చంద్రశేఖర్, శివనాగేశ్వరరావు, సిహెచ్.రాఘవులు, సుధాకర్ పాల్గొన్నారు. జమీఉల్లాను నాయకులు సత్కరించారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన అధ్యక్షులు, డైరెక్టర్లు

కొల్లిపర పిఎసిఎస్ నూతన అధ్యక్షునిగా కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-కొల్లిపర

కొల్లిపర ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షునిగా ఆరిమండ కృష్ణారెడ్డి, డైరెక్టర్లుగా రెడ్డి శివనాగిరెడ్డి, భీమవరపు రవీంద్రారెడ్డితో తెనాలి సబ్ డివిజన్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ శోభన్‌బాబు సోమవారం సంఘ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ రైతులకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. రైతులకు రుణాలివ్వడంతోపాటు వాటిని సకాలంలో వసూలు చేసి సొసైటీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో తూములూరు పిఎసిఎస్ అధ్యక్షులు ఈమని హరికోటిరెడ్డి, ఎంపిటిసి ఝాన్సీరాణి, సర్పంచ్ పి.రాధిక, సొసైటీ కార్యదర్శి గుదిబండి శివనాగిరెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-తెనాలి రూరల్

మండలంలోని కొలకలూరులో ఆదివారం వాటిల్లిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాన్ని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సోమవారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా తమ ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యిందని టిడిపి కార్యకర్త అయిన బాధితుడు షేక్ మక్బుల్ వివరించారు. తక్షణ సాయంగా కింద రూ.50 వేలను రాజేంద్రప్రసాద్ అందించారు.

క్రాఫ్ ఆధ్వర్యంలో బాలల మేళా ఆటల పోటీలు

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ (క్రాప్) ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని కొప్పురావూరులో విద్యార్థులకు 'బాలల మేళా' పేరిట పాటల పోటీలు నిర్వహించారు. క్రాఫ్ కో-ఆర్డినేటర్ జి.వెంకట్ పర్యవేక్షణలో విద్యార్థులకు బెలూన్ గేమ్, లక్కీ సర్కిల్ గేమ్, న్యూమరికల్ గేమ్, గ్లాస్ అండ్ వాటర్ గేమ్, సర్కిల్ ఇన్ బాల్ గేమ్ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సర్పంచ్ ఆలా సాంబశివరావు, జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం డి.ఐ.ప్రభాకర్ మాట్లాడుతూ బాలలు చదువుతోపాటు ఆటపాటలను జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలనన్నారు. బాలలకు ఏమైనా సమస్యలు ఎదురైతే 1098 చైల్డ్ హెల్ప్ లైన్‌కు, డయల్ 100 పోలీస్ వారికి, 181 ఉమెన్ హెల్ప్‌లైన్‌కు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది శ్రీనివాస్ మూర్తి, జ్యోతి, ఉమామహేశ్వరరావు, సంధ్యారాణి, పద్మకుమారి, జయశ్రీ, శాంతికుమారి, క్రాఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ జయరాజు, విజయలక్ష్మి, వాలంటీర్లు పాల్గొన్నారు.

విధుల్లోకి రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు

ప్రజాశక్తి- తెనాలిరూరల్

తెనాలి రూరల్ ఎస్సైగా పి.కోటేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో అమరావతిలో పని చేశారు. అంతకుముందు పొన్నూరు, పెదనందిపాడు, యడ్లపాడులోనూ విధులు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే శివకుమార్‌ను నూతన ఎస్ఐ మర్యాదపూర్వకంగా కలిశారు.

పెదనందిపాడు నూతన తహశీల్దారుగా లాజరస్

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు మండల నూతన తహవీల్దారుగా డి.లాజరస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నెల్లూరు జిల్లా నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం మండల కార్యాలయంలో ఉంటుందని ఎంపిడిఒ పి.రత్నజ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి భవనం పద్మలీల ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశంలో ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్యతో పాటు అన్ని గ్రామాల సర్పంచులు, జెడ్‌పిటిసిలు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి సిఐ మధుసూదనరావు సోమవారం తాడేపల్లి పట్టణం, రూరల్ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ బూత్‌కు వచ్చిన ఓటర్లకు ఇబ్బందులేమీ లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చూడటమే పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఏవైనా సమస్యలుంటే స్థానికులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్



పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లపై ఆలయ ఉప కమిషనర్ కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామ వరప్రసాదరావు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు సోమవారం కార్యాలయం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహా శివరాత్రిని పురస్కరించుకుని వచ్చే సందర్శకులకు అసౌకర్యం కలగకుండా చేయవలసిన ఏర్పాట్లపై చర్చించారు. స్వామివారికి జరుగు సేవలు, కళ్యాణము, రథోత్సవం, తెప్పోత్సవం తదితర అంశాలపై ఆలయ అర్చక స్వాములకు సూచనలు చేశారు. సమావేశంలో పాలకమండలి సభ్యులు, ఆలయ సంస్థానాచార్యులు, ఆలయ ప్రధాన అర్చక స్వామి, ఉప ప్రధాన అర్చక స్వాములు, అర్చకులు, వేద పండితులు, చండీ పారాయణదారు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సృజనకు వేదిక ఇన్‌స్పైర్ మానక్

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులను బావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని గుంటూరు, తెనాలి ఉప విద్యాశాఖ అధికారులు పి.వెంకటేశ్వరరావు, ఎం.నిర్మల అన్నారు. స్థానిక పాతబస్టాండ్ వద్ద ప్రభుత్వ ఉర్దూ బాలుర హైస్కూల్లో గుంటూరు, బాపట్ల జిల్లాల ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. గుంటూరు జిల్లా నుండి 66, బాపట్ల జిల్లా నుండి 46 ప్రాజెక్టులు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను ఉప విద్యాశాఖ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వారి సృజనకు పదును పెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ, కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన ప్రయోగాలను ఈనెల 18న చిత్తూరులో జరిగే రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేస్తామన్నారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు, మెమెంటోలు బహుకరించారు. కార్యక్రమంలో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణ జస్విన్, డిసిఇబి సెక్రెటరీ లలిత్ ప్రసాద్, ఉర్దూ డిఐ ఖాసిం, గుంటూరు, బాపట్ల జిల్లాల సైన్స్ అధికారులు ఎ.రవికుమార్, మహమ్మద్ సాదిక్, సైన్స్ కోఆర్డినేటర్లు గౌసుల్‌మీరా, పవన్ భానుచంద్రమూర్తి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రాజెక్టులు

గుంటూరు జిల్లా నుండి చేబ్రోలు మండలం, కొత్తరెడ్డిపాలెం కెజి హైస్కూల్ విద్యార్థి జి.యశస్విశివసాయి, మేడికొండూరు మండలం, సిరిపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి పి.మస్తాన్‌రావు, పొన్నూరు, నేతాజి నగర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి షేక్.సనాబుష్రా, ప్రత్తిపాడు మండలం, గొట్టిపాడు జెడ్పీ మైస్కూల్ నుండి వి.తోమరాజు, వట్టిచెరుకూరు మండలం, ముట్లూరు జెడ్పీ హైస్కూల్ నుండి కొచ్చర్ల శిరీష ఎంపికయ్యారు. బాపట్ల జిల్లా నుండి బల్లికురవ జెడ్పీ హైస్కూల్ నుండి ఎస్.అమూల్య, ఇంకొల్లు మండలం, పావులూరు జెడ్పీ హైస్కూల్ నుండి సిహెచ్.అమూల్య, వేమూరు మండలం, జంపని జెడ్పీ హైస్కూల్ నుండి సిహెచ్.సిందుజ, అద్దంకి నుండి శ్రీప్రకాశం గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థి ఎల్లల వైష్ణవి ఎంపికయ్యారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉప విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు

బీమ్ కంట్రోల్ సిస్టంతో ప్రమాదాల నివారణ...

సాధారణంగా రాత్రిపూట ప్రయాణం చేసేటప్పుడు అన్ని రకాల వాహనాలకు మోతాదుకు మించి, ఎక్కువ వెలుతురును ఇచ్చే బల్బులను వాడటం వల్ల ఎదురుగా వచ్చే వాహనచోదకులకు దారి సరిగా కనిపించక, సుమారు 10-15 వేల వరకూ యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలను నివారించటానికి కొర్నెపాడు జెడ్పీహైస్కూల్ విద్యార్థిని పి.సమీర పూజామణి ప్రత్యేక పరికరాన్ని తయారు చేశారు. ఎదరుగా వస్తున్న

వాహనం లైటు వెలుతురు లోబీమ్ మై బీమ్ కంట్రోల్ సిస్టం అమర్చిన వాహనంపై పడగానే లైట్లు ఆటోమేటిక్‌గా వాటంతట అవే డిప్పర్, డిమ్మర్ అవుతాయి. దీంతో ఎదురుగా వస్తున్నది ఏ వాహనంలో అర్థం చేసుకొని, ప్రమాదాలను నివారించటానికి అవకాశం ఉంటుందని విద్యార్థిని చెప్పారు. ఈ విద్యార్థినికి ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి గైడ్‌గా వ్యవహరించారు.

మందుబాబుల బండిని ఆపే స్మార్ట్‌హెల్మెట్

ద్విచక్ర వాహనదారులు కొందరు మద్యం సేవించినప్పుడు అతి వేగంతో, వాహనం అదుపు తప్ప ప్రమాదాలు జరుతాయి. అటువంటి ప్రమాదాలను నివారించటానికి సిరిపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి పి.మస్తాన్‌రావు స్మార్ట్ హెల్మెట్ రూపొందించారు. మద్యం సేవించిన వారిలో ఆల్కహాల్ లెవల్స్ 50 శాతం దాటితో హెల్మెట్‌కు అమర్చిన సెన్సార్ గుర్తిస్తుంది. ఈ సెన్సార్‌ను ముందుగానే వాహనానికి అనుసంధానం చేయాల్సి ఉంటుంది. ఆ విధంగా మోతాదుకు మించి మద్యం సేవించినప్పుడు ఈ హెల్మెట్ సెన్సార్ గుర్తించి వాహనానికి సంకేతాలు ఇస్తుంది. సంకేతం అందుకున్న ద్విచక్ర వాహనం స్టార్ట్ కాకుండా నియంత్రిస్తుంది. ఈ ప్రయోగానికి ఉపాధ్యాయురాలు గైడ్‌గా వ్యవహరించారు.

పరిహారం రాలేదు.. విత్తనాలు ఇవ్వలేదు..

మిచౌంగ్ తుపాను బాధిత రైతుల ఆవేదన - కలెక్టర్ స్పందనకు189 అర్జీలు

స్పందనలో ప్రజలు అందించిన అర్జీలను నిర్ణీత గడువులోగా తిరిగి రీఓపెన్ కాకుండా వుండే విధంగా పరిష్కరించాలని అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి జేసీ జి.రాజకుమారి , డిఆర్ఓ పెద్దిరోజా , డిప్యూటీ కలెక్టర్ కె.స్వాతి , ఆర్డీవో పి. శ్రీఖర్ 189 అర్జీలను స్వీకరించారు.

ప్రజాశక్తి-గుంటూరు

ఇళ్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

గుంటూరు, రెడ్డిపాలెం చెరువు కట్టపై ప్రభుత్వ స్థలంలో నివాసం ఉంటున్న ఎస్టీలను కొందరు ప్రైవేటు వ్యక్తులు దౌర్జన్యంగా బెదిరించి, తమ ఇళ్లను అక్రమంగా కూల్చివేశారని, తమకు న్యాయం చేయాలని బాధితులు అర్జీ అందచేశారు. కాలనీలో 20 ఏళ్ల నుండి యానాది సామాజిక తరగతికి చెందిన సుమారు 20 కుటుంబాలు నివాసం ఉంటున్నామని, అయితే పక్కనే ఉన్న పట్టా భూమి యజమానులు జాలయ్య, నాగయ్య, బుల్లేశ్వరరావు, నాగరాజు మూడురోజుల క్రితం బుల్డోజర్లతో నాలుగు ఇళ్లు కూల్చివేశారని చెప్పారు. వారి భూములకు 80 అడుగులు రోడ్డు ఉన్నా తమ ఇళ్లు కూడా అడ్డుగా ఉన్నాయని తొలగించారని, మిగిలిన వారిని కూడా ఖాళీ చేయాలని బెదిరిస్తున్నారని వాపోయారు. తామంతా రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని, తమకు న్యాయం చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో విజయకుమారి, లీలావతి, సామ్రాజ్యం, పరిశుద్ధరావు తదితరులున్నారు.

బ్యాగ్‌లాగ్ పోస్టుల భర్తీ పూర్తి చేయాలి

2021-22 దివ్యాంగుల బ్యాక్‌లాగ్ నోటిఫికేషన్‌లో భాగంగా పెండింగ్‌లో ఉన్న వాచ్‌మెన్ పోస్టు నియామక ప్రక్రియ పూర్తి చేయాలని రొంపిచర్ల మండలం, అన్నవరానికి చెందిన కె.పూర్ణచంద్రరావు అర్జీ అందచేశారు. వాచ్‌మెన్ ఉద్యోగానికి సంబంధించి సరైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా స్కూల్ లెవల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ పారదర్శకంగా చేపట్టాలని గతేడాది నవంబర్ 20న స్పందనలో తాను అర్జీ అందచేశానని, దివ్యాంగుల శాఖ ఏడీకి కలెక్టర్ తగు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మూణ్ణెల్లు గడిచినా ఇంత వరకూ ఈ ప్రక్రియ ప్రారంభించలేదని, ఇప్పటికైనా స్పందించి ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు.

తాగునీటిలో మురుగునీరు కలవటం వల్లే డయేరియా

గుంటూరు నగరంలో సరఫరా అవుతున్న తాగునీటిలో మురుగు నీరు కలవటం వల్లే డయేరియా ప్రబలిందని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి అన్నారు. జిఎంసి పరిధిలో తాగునీటి కాలుష్యంపై కాంగ్రెస్ నాయకులు అర్జీ అందచేవారు. మస్తాన్‌వలి మాట్లాడుతూ శారదా కాలనీలో పద్మ అనే మహిళ మృతి చెందిందని, ప్రభుత్వాసుపత్రిలో అధికారికంగా 20 మంది చావుబతుకుల మధ్య ఉన్నారని, కొందరు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని చెప్పారు. ఇది నీటి వల్ల వచ్చిన అనారోగ్యం కాదని వైద్యారోగ్య శాఖ మంత్రి చెప్పటం సరికాదన్నారు. తాగునీటి పైపులైన్లు మరమ్మతుల సమయంలో, లీకుల వల్ల మురుగునీరు తాగునీటిలో కలవటం వల్లే ఈ సమస్య వస్తోందని, కావాలంటే తమతో క్షేత్ర స్థాయికి వస్తే ఎక్కడ లీకులు ఉన్నాయో చూపిస్తామని అన్నారు. ఇవి ప్రభుత్వ హత్యలుగా భావించి, జిఎంసిపై కేసు నమోదు చేయాలని కోరారు. అవసరమైతే న్యాయస్థానానికి వెళతామన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు ఉస్మాన్ పాల్గొన్నారు.

పరిహారం కోసం తుపాను బాధిత రైతుల వినతి

గతేడాది మిచౌంగ్ తుపాను కారణంగా నష్టపోయిన తమకు పరిహారం, సబ్సిడీపై విత్తనాలు ఇవ్వాలని ప్రత్తిపాడు మండలం వంగిపురం రైతులు కోరారు. ఈ మేరకు స్పందనలో అర్జీనిచ్చారు. ఇంత వరకూ తమకు పరిహారంగానీ, 80 శాతం సబ్సిడీ శనగలు గానీ అందలేదన్నారు. నష్టపరిహారం తాలూకా జాబితాలో సాగు చేసే రైతుల పేర్లు లేవన్నారు. కొందరి పేర్లున్నా ఉన్న భూమి కంటే తక్కువ రాశారని తెలిపారు. కొంతమంది బినామీ పేర్లతో ఒక కుటుంబంలోనే ఎక్కువ మంది సాగు చేస్తున్నట్లు ఎక్కువ లబ్ధి చేకూరే విధంగా జాబితా తయారు చేశారన్నారు. జాబితాలో తప్పులు సవరించాలని, అర్హులకు పరిహారం సత్వరమే అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో సిహెచ్.వెంకట్రామయ్య, పద్మ, చందు శివనాగేశ్వరరావు, సాంబశివరావు తదితరులున్నారు.

జిఎంసి స్పందనకు 41 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలు రీఓపెన్ అయితే విభాగాదిపతే నేరుగా పరిశీలించాలని నగర డిప్యూటీ కమిషనర్ సి.హెచ్.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు. సోమవారం నిర్వహించిన స్పందనలో 41 ఫిర్యాదులు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 18, ఇంజినీరింగ్ విభాగం 12, రెవెన్యూ విభాగం 2, ప్రజారోగ్య విభాగం 5, ఉపా సెల్ విభాగం 4 ఫిర్యాదులు అందాయి. అర్జీలను నిర్ణీత గడువులోగా

పరిష్కరించాలని, ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు జరిగే స్పందనలో కార్యదర్శులు అందరూ వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి.వెంకట లక్ష్మి, మేనేజర్ శివన్నారాయణ, ఏసిపిలు, ఈఈలు, డిఈలు, సూపరిండెంట్లు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ స్పందనకు 8 అర్జీలు

ప్రజాశక్తి-తెనాలి : సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో మొత్తం 8 అర్జీలు వచ్చాయి. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధిచి 3, మున్సిపాలిటీకి సంబంధించి 2, పోలీసు శాఖకు, హౌసింగ్‌కు సబందించి ఒక్కో ఆర్జీ, ఇతర సమస్యలకు సంబంధించి ఒక అర్జీ నమోదైనట్లు ఏవో జయరావు తెలిపారు. పేదల భూములను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం తరపున అర్జీ ఇచ్చారు. వాహనాల అపరాధ రుసుం పెంచేశారని, రవాణా రంగం ద్వారా ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయాన్ని సమకూర్చే లారీ ఓనర్స్‌పై భారం మోపుతున్నారని, దీనిలో కూడా ఎంతో వివక్ష కొనసాగుతోందని ఏపి లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి టివి చలపతిరావు అన్నారు. సరకు రవాణా వాహనాల యజమానులకు అధికారులు అండగా నిలుస్తూ, లారీ ఓనర్సును బలి చేస్తున్నారని, దీనిపై రవాణా శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహించి లారీ ఓనర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అర్జీ ఇచ్చారు. అర్జీలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలకు పంపనున్నట్లు ఏవో చెప్పారు.

తహశీల్దార్ స్పందనకు 19 అర్జీలు

తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి 19 అర్జీలు వచ్చినట్లు తెనాలి తహశీల్దార్ ఎస్.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వీటిపై విచారణ జరిపి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.